Truth of News

RNI NO : APTEL/25/A0239


# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 72 | శనివారం 09 ఆగస్టు 2025 | పేజీలు : 9 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



# ఓటు హక్కుపై మీరు దాడి చేస్తే..
# మీపై మేం దాడి చేస్తాం





- ఈసీకి రాహుల్ గాంధీ వార్నింగ్
- 'ఒక వ్యక్తి, ఒక ఓటు' హక్కుపై దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరిక
- లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, ఈసీ కుమ్మక్కై మోసానికి పాల్పడ్డాయని ఆరోపణ
- ఒక్క బెంగళూరులోనే 1.25 లక్షల ఓట్లను దొంగిలించారని సంచలన వ్యాఖ్యలు
- ఐదు పద్ధతుల్లో ఓట్ల ఫ్రాడ్ జరిగిందని వివరించిన రాహుల్ గాంధీ
- దేశవ్యాప్త ఓటర్ల జాబితా, వీడియోలు విడుదల చేయాలని డిమాండ్


భారత రాజ్యాంగం ప్రసాదించిన 'ఒక వ్యక్తి, ఒక ఓటు' హక్కుపై దాడి చేస్తే, ఎన్నికల కమిషన్ (ఈసీ)పై తాము కూడా దాడి చేస్తామని, కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.




బెంగళూరు– సూర్యవాస్తవం, ఆగస్టు 8

భారత రాజ్యాంగం ప్రసాదించిన 'ఒక వ్యక్తి, ఒక ఓటు' హక్కుపై దాడి చేస్తే, ఎన్నికల కమిషన్ (ఈసీ)పై తాము కూడా దాడి చేస్తామని, కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ శుక్రవారం బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో నిర్వహించిన నిరసన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇది కేవలం తన గొంతు కాదని, యావత్ హిందుస్థాన్ గొంతుక అని స్పష్టం చేశారు. ఎన్నికల మోసం ఫిర్యాదుపై తన నుంచి అఫిడవిట్ కోరారని, కానీ తాను ఇప్పటికే లోక్‌సభలో రాజ్యాంగంపై ప్రమాణం చేశానని రాహుల్ గుర్తుచేశారు. "రాజ్యాంగ మౌలిక సూత్రం 'ఒక వ్యక్తి, ఒక ఓటు'. ఈసీ అధికారులు దానిపైనే దాడి చేస్తున్నారు. అంటే మీరు పేదలపై దాడి చేస్తున్నారు. ఎన్నికల్లో మోసం చేసి సులభంగా తప్పించుకోవచ్చని అనుకుంటే పొరపాటే. సమయం పట్టొచ్చు, కానీ మిమ్మల్ని ఒక్కొక్కరిగా పట్టుకుంటాం" అని రాహుల్ హెచ్చరించారు. బెంగళూరు సెంట్రల్ నియోజకవర్గంలోని కేవలంఒక్క మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌పై తాము దృష్టి సారించామని, అక్కడే బీజేపీ, ఈసీ కుమ్మక్కై మోసానికి పాల్పడినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. "మహాదేవపురలో మొత్తం 6.5 లక్షల ఓటర్లు ఉంటే, అందులో 1.25 లక్షల ఓట్లను దొంగిలించారు. అంటే ప్రతి ఆరుగురిలో ఒక ఓటును తారుమారు

- మిగతా 2లో..



## ఎస్సీఓ సదస్సుకు రండి...
### - మోదీకి ఆహ్వానం పలికిన చైనా

- ఈ నెలాఖరులో చైనాలో జరగనున్న ఎస్సీఓ శిఖరాగ్ర సమావేశం
- సదస్సుకు హాజరుకానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- మోదీ పర్యటనను అధికారికంగా స్వాగతించిన చైనా ప్రభుత్వం
- 2020 గల్వాన్ ఘర్షణల తర్వాత మోదీకి ఇదే తొలి చైనా పర్యటన
- సరిహద్దు వివాదంపై ఒప్పందం తర్వాత మెరుగవుతున్న సంబంధాలు

న్యూఢిల్లీ– సూర్యవాస్తవం, ఆగస్టు 8

భారత్, చైనా మధ్య సంబంధాల విషయంలో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. 2020లో గల్వాన్ లోయలో జరిగిన హింసాత్మక ఘర్షణల తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారిగా చైనాలో పర్యటించనున్నారు. ఈ నెలాఖరులో టియాంజిన్ నగరంలో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు వస్తున్న ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతున్నట్లు చైనా శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. ఈ ఆగస్టు 31,

- మిగతా 4లో..

## కూటమి నేతలంతా కలిసి
# పులివెందులను గెలుచుకురండి

- ఏపీ రాజకీయాలను హీటెక్కిస్తున్న పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక
- 40 మంది కూటమి నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- జగన్ చేయని విధంగా పులివెందులను అభివృద్ధి చేద్దామన్న చంద్రబాబు



అమరావతి– సూర్యవాస్తవం, ఆగస్టు 8

పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికను ఇటు అధికారంలోని కూటమి పార్టీలు, అటు వైసీపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. టీడీపీ అభ్యర్థిగా బీటెక్ రవి భార్య మారెడ్డి లతారెడ్డి, వైసీపీ అభ్యర్థిగా తుమ్మల హేమంత్ రెడ్డి ఎన్నికల బరిలోకి దిగారు. ఇరు పక్షాలకు చెందిన కీలక నేతలు పులివెందులలో మకాం వేసి హోరాహోరీగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి నేతలకు కీలక సూచన చేశారు. కూటమి నేతలంతా కలిసి ఒక సంకల్పంతో పులివెందుల జడ్పీటీసీని గెలుచుకురావాలని చెప్పారు. పులివెందుల అభివృద్ధిపై తాను ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికకు సంబంధించి కూటమికి చెందిన 40 మంది నేతలతో చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మేరకు నేతలకు సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో పులివెందుల టీడీపీ ఇన్చార్జ్ బీటెక్ రవి, బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు. గత టీడీపీ హయాంలోనే పులివెందులకు కృష్ణా జలాలు అందించి పంటలను కాపాడామని చంద్రబాబు తెలిపారు. ఇప్పుడు పులివెందుల జడ్పీటీసీని గెలుచుకు రావాలని... జగన్ కూడా చేయని విధంగా పులివెందులను అభివృద్ధి చేద్దామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.



## ఈ నెల 13న అల్పపీడనం...

- ఏపీకి భారీ వర్ష సూచన
- నేడు ఆరు జిల్లాల్లో పిడుగులతో కూడిన వానలు
- ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు
- వచ్చే బుధవారానికి బంగాళాఖాతంలో అల్పపీడనం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల శాఖ సూచన

4లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## వైసీపీపై ఉన్న కోపాన్ని విగ్రహాల మీద చూపిస్తారా?

- నందిగామ గాంధీ సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహాన్ని తొలగించారన్న షర్మిల
- వైఎస్ఆర్... వైసీపీ సొంతం కాదని స్పష్టీకరణ
- కూటమి ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం అని విమర్శలు

4లో



## ఉరవకొండ అభివృద్ధికి కృషి

- అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపలే హంద్రీనీవా కాలువని రెండింతల సామర్థ్యానికి పెంచాం
- రాష్ట్రానికి మంత్రినైనా ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధికి మొదటి కూలీగానే పని చేస్తా..
- మంత్రి పయ్యావుల కేశవ్

5లో

# ఈసీపై రాహుల్‌గాంధీ యుద్ధం..

### ఓటు హక్కుపై మీరు దాడి చేస్తే..

## మీపై మేం దాడి చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

చేశారు" అని ఆయన వివరించారు.

ఈ మోసం ఐదు ప్రధాన పద్ధతుల్లో జరిగిందని రాహుల్ ఆరోపించారు.

1. సుమారు 12,000 మంది నకిలీ ఓటర్లు ఐదారు పోలింగ్ బూత్‌లలో ఓటు వేశారు.
2. దాదాపు 40,000 ఓట్లను నకిలీ ఐడీలతో నమోదు చేశారు.
3. ఒకే ఇంటి చిరునామాపై వందల ఓట్లు నమోదు చేశారు. ఒక బీజేపీ నేత ఇంట్లో 40 మంది ఓటర్లు ఉన్నట్లు చూపగా, తాము వెళ్లి చూస్తే అక్కడ ఎవరూ లేరని తెలిపారు.
4. దాదాపు 4,000 మంది ఓటర్లకు ఫొటోలు లేవని, ఉన్నా అవి అస్పష్టంగా ఉన్నాయని చెప్పారు.
5. ఫారం 6 ద్వారా కొత్తగా చేర్చిన 34,000 ఓట్లలో చాలా మంది 89 నుంచి 95 ఏళ్ల మధ్య వయసు వారే ఉండటం అనుమానాలకు తావిస్తోందని అన్నారు.

ఎన్నికల కమిషన్ రాజ్యాంగం కోసం పనిచేయాలి కానీ, బీజేపీ కోసం కాదని రాహుల్ గాంధీ హితవు పలికారు. దేశవ్యాప్త ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, పోలింగ్ వీడియో రికార్డింగ్‌లను విడుదల చేస్తే, ఈ మోసం కేవలం కర్ణాటకకే పరిమితం కాలేదని, దేశవ్యాప్తంగా జరిగిందని నిరూపిస్తామని ఆయన సవాల్ విసిరారు. ఈ పోరాటంలో తాను ఒంటరి కాదని, దేశంలోని ప్రతిపక్షాలన్నీ ఇదే ప్రశ్నను లేవనెత్తుతున్నాయని, ఈసీ వెంటనే డేటాను విడుదల చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు.

## రాహుల్ గాంధీ ఆరోపణలకు శశి థరూర్ మద్దతు



- 2024 లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ,ం ఈసీ కుమ్మక్కయ్యాయని రాహుల్ ఆరోపణ
- అందుకు బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ సీటును ఉదాహరణగా చూపిన కాంగ్రెస్ అగ్రనేత
- ప్రజాస్వామ్యాన్ని మోసం ద్వారా నాశనం కానివ్వకూడదంటూ రాహుల్ ఆరోపణలకు శశిథరూర్ మద్దతు

బెంగళూరు– సూర్యవాస్తవం, ఆగస్టు 8

2024 లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ, కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కుమ్మక్కై 'భారీ క్రిమినల్ మోసం' చేశాయంటూ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలకు ఆ పార్టీ ఎంపీ శశి థరూర్ మద్దతు పలికారు. ఇటీవల పార్టీ హైకమాండ్‌తో విభేదిస్తున్న థరూర్ మద్దతు ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఎన్నికల ప్రక్రియ 'తొలుత నిర్దేశించినట్లుగానే' జరిగిందని, ఈసీ బీజేపీతో కలిసి పనిచేసిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దీనికి రుజువుగా ఆయన కర్ణాటకలోని మహదేవపుర అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఉదాహరణగా చూపారు. అక్కడ బీజేపీకి 1,14,046 ఓట్ల భారీ ఆధిక్యం రావడంతో, బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ సీటును 32,707 ఓట్ల మెజారిటీతో గెలుచుకుందని తెలిపారు. కాంగ్రెస్ ఇతర నియోజకవర్గాల్లో ఆధిక్యంలో ఉన్నా, కేవలం ఒక నియోజకవర్గంలో వచ్చిన ఆధిక్యం వల్ల ఫలితం మారిపోయిందని ఆయన అన్నారు. ఈ ఆరోపణల నేపథ్యంలో 10–15 సంవత్సరాల ఓటరు డేటాను, పోలింగ్ కేంద్రాల సీసీటీవీ ఫుటేజీని ఇవ్వాలని రాహుల్ గాంధీ ఈసీని డిమాండ్ చేశారు. 'ఈసీ మాకు ఈ డేటా, సీసీటీవీ ఫుటేజ్ ఇవ్వకపోతే, వారు ఈ నేరంలో భాగస్వాములైనట్టే' అని ఆయన స్పష్టం చేశారు. శశి థరూర్ తన ఎక్స్ పోస్ట్‌లో 'ఈ ప్రశ్నలు చాలా తీవ్రమైనవి, అన్ని పార్టీలు, ఓటర్ల ప్రయోజనాల దృష్ట్యా వీటిని పరిష్కరించాలి. మన ప్రజాస్వామ్యం చాలా విలువైనది, దాని విశ్వసనీయతను అసమర్థత, నిర్లక్ష్యం లేదా కావాలని చేసిన మోసం ద్వారా నాశనం కానివ్వకూడదు' అని పేర్కొన్నారు. ఈ విషయాలపై వివరణ ఇవ్వాల్సిందిగా ఆయన ఈసీని కోరారు. గత ఆరు నెలలుగా ప్రధాని మోదీని పొగడటం, ఎమర్జెన్సీపై విమర్శలు చేయడంతో పార్టీ ఆగ్రహానికి గురైన థరూర్ ఇప్పుడు రాహుల్‌కు మద్దతు ఇవ్వడం ఆసక్తికరంగా మారింది. మరోవైపు, రాహుల్ గాంధీ 'నిరాధార ఆరోపణలు' చేస్తున్నారని బీజేపీ ఖండించింది. బీజేపీ విజయాన్ని మోసంగా అభివర్ణించడం ఓటర్లను అవమానించడమే అని పేర్కొంది. కాంగ్రెస్ పదేపదే ఓడిపోవడంతో కలిగిన 'నిరాశ, కోపం'తోనే రాహుల్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇలాంటి 'నిర్లక్ష్య, సిగ్గుమాలిన' ప్రవర్తన వల్ల ఓటర్లు కాంగ్రెస్‌ను తిరస్కరిస్తూనే ఉంటారని బీజేపీ పేర్కొంది.

## ఈసీపై ఆటంబాంబు పేల్చిన రాహుల్ గాంధీ



రాహుల్ గాంధీ ఎన్నికల సంఘంపై సంచలన ఆరోపణలు చేసి రాజకీయ వాతావరణాన్ని కదిలించారు. కర్ణాటకలోని మహదేవపుర అసెంబ్లీ స్థానంలో 1,00,250 ఓట్లు దొంగిలించబడ్డాయని, ఎన్నికల సంఘం బీజేపీతో కుమ్మక్కై ఈ 'ఓటు చోరీ'ని సమర్థిస్తోందని ఆయన ఆరోపించారు. 6.5 లక్షల ఓటర్లలో 11,965 మంది డూప్లికేట్ ఓటర్లు, 40,009 మంది నకిలీ చిరునామాలు కలిగినవారని, 33,692 మంది ఫారం–6 దుర్వినియోగం చేశారని ఆయన సమాచారం సమర్పించారు. ఈ ఆరోపణలు ఎన్నికల సంఘం స్వతంత్రతపై ప్రశ్నలు లేవనెత్తాయి, రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తతలను పెంచాయి. ఎన్నికల సంఘం ఈ ఆరోపణలను 'ఆధారరహితం' అని కొట్టిపారేసింది, రాహుల్ గాంధీని సత్యవాంగ్మూలం దాఖలు చేయమని కోరింది. ఈ సంఘం ఓటరు జాబితాలను పారదర్శకంగా తయారుచేస్తామని, ఆరోపణలను హైకోర్టులో ఎన్నికల పిటిషన్ ద్వారా మాత్రమే సవాలు చేయవచ్చని పేర్కొంది. అయితే, రాహుల్ గాంధీ ఈ ఆరోపణలను బహిరంగంగా ప్రకటించడం, డిజిటల్ ఓటరు జాబితాలు, సీసీటీవీ ఫుటేజీ విడుదల చేయాలని డిమాండ్ చేయడం ఎన్నికల సంఘంపై ఒత్తిడిని పెంచింది. ఈ వివాదం ఎన్నికల సంఘం విశ్వసనీయతను ప్రశ్నార్థకం చేస్తోంది. ఈ ఆరోపణలు రాజకీయంగా ఎన్నికల సంఘాన్ని ఇరుకున పెట్టాయి. కాంగ్రెస్ పార్టీ మహదేవపురలో ఆరు నెలల పాటు నిర్వహించిన పరిశోధన ద్వారా ఈ సమాచారాన్ని సేకరించినట్లు పేర్కొంది.

### - బెంగళూరులో ధర్నా

బెంగళూరు– సూర్యవాస్తవం, ఆగస్టు 8

లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ఈసీ పై యుద్ధం ప్రకటించారు. అధికార పార్టీ–ఎన్నికల కమిషన్ ఓట్ల కుట్రకు పాల్పడుతున్నారని గురువారం ఇండియా కూటమి సమావేశంలో ఆరోపించారు. తాజాగా ఇదే అంశంపై బెంగళూరులో ధర్నా చేపట్టారు. మరోసారి ఈసీ తీరుపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఓట్ల అవకతవకలతోనే బీజేపీ లోక్?సభ ఎన్నికల్లో గెలిచిందని ఆరోపించారు. మేం ప్రశ్నిస్తుంటే ఈసీ వెబ్ సైట్ మూసివేసిందన్నారు. మహారాష్ట్రలో కోటి కొత్త ఓటర్లు నమోదయ్యాయని.. కర్ణాటకలో కూడా ఫేక్ ఓట్లు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఒకే ఇంట్లో 40కి పైగా ఓట్లు ఉన్నాయని రాహుల్ గాంధీ వివరించారు. ఇదంతా ఓటర్లను మోసం చేయడానికి భారతీయ జనతా పార్టీతో ఎన్నికల సంఘం కుట్ర పన్నిందని ఆరోపించారు. రాజ్యాంగంపై దాడి చేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని హెచ్చరించారు. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో జరిగిన ర్యాలీలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. కర్ణాటక, ఇతర రాష్ట్రాల్లో ఓటు దొంగతనం జరుగుతుందని హెచ్చరించారు. "రాజ్యాంగంపై దాడి చేసి తప్పించుకోగలమని మీరు అనుకుంటే%ూ% మీరు మరోసారి ఆలోచించాలి. మేము మిమ్మల్ని ఒక్కొక్కరిగా పట్టుకుంటాము. దీనికి సమయం పడుతుంది. కానీ మేము మిమ్మల్ని పట్టుకుంటాము" అని ఈసీకి వార్నింగ్ ఇచ్చారు.

రాహుల్ గాంధీ అడిగిన ఆ ఐదు ప్రశ్నలు ఇవి :

**డిజిటల్ ఓటర్ల జాబితా ఎందుకు ఇవ్వడం లేదు?**

ప్రతి ఎన్నికల్లోనూ ఓటర్ల జాబితా చాలా కీలకం. ఎన్నికల సంఘం ఈ జాబితాను డిజిటల్ రూపంలో రాజకీయ పార్టీలకు, ప్రజలకు ఎందుకు ఇవ్వడం లేదని రాహుల్ ప్రశ్నించారు. ఈ జాబితాను దాచిపెట్టడం వెనుక ఏదైనా ఉద్దేశ్యం ఉందా అని ఆయన సందేహం వ్యక్తం చేశారు.

**సీసీటీవీ ఆధారాలు ఎందుకు నాశనం అవుతున్నాయి?**

ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్‌లలో సీసీటీవీ కెమెరాలు ఉంటాయి. ఎన్నికల అక్రమాలకు సంబంధించిన ఆధారాలు దొరకకుండా, ఈ సీసీటీవీ ఫుటేజీలు ఎందుకు నాశనం అవుతున్నాయని




రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఇది చాలా సీరియస్ విషయం అని ఆయన అన్నారు.

**నకిలీ ఓటర్ల జాబితా ఎందుకు తారుమారైంది?**

కొన్ని నియోజకవర్గాల్లో నకిలీ ఓటర్లు ఉన్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయంలో ఎన్నికల సంఘం సరైన చర్యలు తీసుకోవడం లేదని, జాబితా ఎందుకు తారుమారైందని రాహుల్ అడిగారు.

**ప్రతిపక్ష నాయకులను ఎందుకు బెదిరిస్తున్నారు?**

ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నాయకులను బెదిరిస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని రాహుల్ అన్నారు. ఈ బెదిరింపులకు ఎన్నికల సంఘం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు.

**బీజేపీకి ఎన్నికల సంఘం ఏజెంట్‌గా మారిందా?**

రాహుల్ గాంధీ సంధించిన ఐదో ప్రశ్న చాలా తీవ్రమైనది. ఎన్నికల సంఘం భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి ఏజెంట్‌గా మారిందా అని ఆయన నేరుగా ప్రశ్నించారు. ఈ ఆరోపణ ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసేదిగా ఉంది.

**గతంలో కూడా ఆరోపణలు..**

ఇంతకుముందు కూడా రాహుల్ గాంధీ ఎన్నికల సంఘంపై ఇలాంటి ఆరోపణలే చేశారు. బీహార్ ఓటర్ల జాబితాలో పెద్ద ఎత్తున నకిలీ ఓటర్లు ఉన్నారని, ఒకే ఇంటి నెంబర్‌పై వేల ఓట్లు ఉన్నాయని ఆయన మీడియా సమావేశంలో ప్రెజెంటేషన్ ఇచ్చారు. అలాగే హర్యానా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై కూడా అనుమానాలు ఉన్నాయని రాహుల్ గాంధీ అన్నారు.

**దొంగ ఓట్లతోనే బీజేపీ గెలిచింది: రాహుల్ గాంధీ**

ఎన్నికల సంఘం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. ఓటర్ జాబితా అవకతవకలతోనే 2024 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ గెలిచిందని..ఈ విషయాన్ని మేం ప్రూవ్ చేశామని సంచలన ఆరోపణలు చేశారు. ఈసీ బీజేపీతో కుమ్మక్కైందని.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్?ను ఓడించేందుకు బీజేపీ, ఈసీ అక్రమాలకు పాల్పడ్డాయని ఆరోపించారు. ఈసీ, బీజేపీ అక్రమాలను ఆధారాలతో సహా బయటపెట్టామన్నారు. ఓట్ చోరీకి నిరసనగా కర్నాటక రాజధాని బెంగుళూరులో శుక్రవారం (ఆగస్ట్ 8) ఓట్ థెఫ్ట్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఓటర్ జాబితాలోని అవకతవకలను, అక్రమాలను మేం లేవనెత్తుతుంటే.. తప్పులు బయటపడొద్దని ఎన్నికల సంఘం తమ అధికారిక వెబ్ సైట్ క్లోజ్ చేసుకుంటుందని విమర్శించారు. మహారాష్ట్రలో ముందుగా పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమికి అధిక సీట్లు దక్కాయి. లోక్ సభ ఎన్నికలు జరిగినా నాలుగు నెలల తర్వాత మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఫలితాలు తారుమారు అయ్యాయి. ప్రిపోల్స్, ఎగ్జిట్ పోల్స్ అంచనాలన్నీ తప్పాయి. పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించిన ఇండియా కూటమి.. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసింది. నాలుగు నెలల్లోనే ఇండియా కూటమికి ఇంతలా ఎందుకు ఢీలా పడిందనే దానిపై మేం అంతర్గత విచారణ చేశాం. ఈ విచారణలో మాకు షాకింగ్ విషయాలు తెలిశాయి. మహారాష్ట్ర లోక్ సభ, పార్లమెంట్ ఎన్నికల మధ్య గ్యాప్ కేవలం నాలుగు నెలలు మాత్రమే. ఈ నాలుగు నెలల వ్యవధిలోనే కొత్తగా కోటీ ఓటర్లు నమోదు అయ్యారు. నిశితంగా పరిశీలిస్తే ఇవన్నీ ఫేక్, బోగస్ ఓట్లని తేలింది. ఇలా ఎన్నికల్లో అక్రమాలు చేసి బీజేపీ విజయం సాధించిందని తెలిపారు రాహుల్ గాంధీ. కర్నాటక లోక్ సభ ఎన్నికల్లో కూడా అవకతవకలు జరిగాయని.. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో 1.50 వేల ఫేక్ ఓట్లు చేర్పించారని ఆరోపించారు. ఒక సింగల్ బెడ్ రూమ్ ఇంట్లోనే 40 మందికి పైగా ఓటర్లు ఉన్నారని.. ఇందుకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయన్నారు. కాషాయ పార్టీ భావజాలం భారత రాజ్యాంగానికి విరుద్ధమని.. ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త రాజ్యాంగాన్ని రక్షిస్తామని పేర్కొన్నారు.

## బెంగళూరులో రాహుల్‌గాంధీకి ఘన స్వాగతం











# సంపాదకీయం

## భారత్ పైనే ఎందుకు కోపం




అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ మరో 25 శాతం అదనపు సుంకాలు విధించారు. దీంతో ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలతో కలిపి మొత్తం సుంకాలు 50 శాతం కానున్నాయి. అదనపు సుంకాలకు ఆదేశాలిస్తూ, "భారత ప్రభుత్వం ఇప్పటికీ రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకుంటోంది"అని వైట్‌హౌస్ పేర్కొంది. అందుకే అదనపు సుంకాలు విధించినట్లు తెలిపింది.ఈ అదనపు సుంకాలు ఆగస్ట్ 27 నుంచి అమల్లోకి వస్తాయి.రష్యా నుంచి చమురు కొనుగోళ్లలో భారత్ కంటే చైనా ముందున్నప్పటికీ, ప్రత్యేకంగా భారత్‌నే అమెరికా ఎందుకు లక్ష్యం చేసుకుందనేదే ఇక్కడి ప్రశ్న. భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆగ్రహానికి ఇతర అనేక కారణాలున్నాయని నిపుణులు భావిస్తున్నారు.అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల సమూహం బ్రిక్స్. ఇందులో భారత్, చైనా, రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా, ఇరాన్, ఇథియోపియా, ఇండోనేషియా, ఈజిప్ట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ భాగస్వాములుగా ఉన్నాయి.ఈ దేశాలన్నీ డాలర్‌పై ఆధారపడడాన్ని తగ్గించుకోవాలని భావిస్తున్నాయి. అది అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు మింగుడుపడడం లేదు. బ్రిక్స్ దేశాలపై 100 శాతం సుంకాలు విధిస్తామంటూ ఎప్పటికప్పుడు బెదిరిస్తూ వస్తున్నారు.బ్రిక్స్ దేశాలు తమ సొంత కరెన్సీని తీసుకొస్తే, అమెరికాతో వాణిజ్యానికి వీడ్కోలు పలికేందుకు కూడా సిద్ధంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షలు విధించిన నాటి నుంచి చమురును రూబుల్స్(రష్యన్ కరెన్సీ)లో చైనా కొనుగోలు చేస్తోంది .యూఎస్ కాంగ్రెషనల్ రీసర్చ్ సర్వీస్ ప్రకారం, 2022లో అంతర్జాతీయ వాణిజ్యంలో దాదాపు సగభాగం అమెరికన్ డాలర్లలోనే జరిగింది. డాలర్ ద్వారానే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై అమెరికా ఆధిపత్యం చెలాయిస్తోంది.ఫోర్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఇంటర్నేషనల్ బిజినెస్ అండ్ జియోపాలిటిక్స్ ప్రొఫెసర్ ఫైసల్ అహ్మద్, బ్రిక్స్ అంతకంతకూ విస్తరిస్తోందని భావిస్తున్నారు.ఇప్పుడు ఇరాన్ కూడా ఇందులో భాగస్వామిగా వ్యవహరిస్తోంది. ఈ దేశాల మధ్య స్థానిక కరెన్సీ గురించి చర్చ జరుగుతోంది. దాని గురించే అమెరికా భయపడుతోంది. వీళ్లు బలంగా ఉంటే డాలర్ బలహీనమవుతుంది. మరిన్ని సుంకాలు విధిస్తే, ఆర్థిక వ్యవస్థకు హాని కలుగుతుంది. అప్పుడు అమెరికా ఆధిపత్యం అలాగే కొనసాగుతుంది" అని ఆయన అన్నారు.మరోవైపు, థింక్ ట్యాంక్ అయిన గేట్‌వే హౌస్‌లో ఫెలోగా ఉన్న నైనిమా బసు "బ్రిక్స్‌లోని ఇతర దేశాలు చాలా మార్పులు తీసుకురావాలనుకుంటున్నాయి, కానీ భారత్ అలసత్వ వైఖరి కారణంగా వారు అలా చేయలేకపోతున్నారు. అమెరికాతో సంబంధాల కారణంగా భారత్ బ్రిక్స్‌ను బలహీనపరుస్తోందని పదేపదే ఆరోపణలు ఎదుర్కొంటోంది" అన్నారు."అమెరికాపై కేవలం భారత్ ఒక్కటే కాదు, ఇతర బ్రిక్స్ దేశాలు కూడా ఆధారపడ్డాయి. అయినా, అమెరికా నుంచి భారత్ ఇలాంటి సుంకాలను ఎదుర్కొంటోంది" అని తెలిపారు.

అమెరికా చాలా ఏళ్లుగా భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. అధ్యక్షుడు ట్రంప్ మొదటి పదవీకాలంలోనూ ఈ ప్రయత్నాలు జరిగాయి, కానీ ఫలించలేదు. వాణిజ్య ఒప్పందం అమెరికాకు భారత మార్కెట్లను తెరుస్తుందని ట్రంప్ విశ్వసిస్తున్నారు, కానీ కొన్ని అంశాలపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి.భారత్, అమెరికా మధ్య వ్యవసాయ వాణిజ్యం దాదాపు 8 బిలియన్ డాలర్లు(అంటే సుమారు 70 వేల కోట్ల రూపాయలు). భారత్ బియ్యం, సుగంధ ద్రవ్యాలను ఎగుమతి చేస్తుంది. అమెరికా నుంచి డ్రైఫ్రూట్స్, యాపిల్స్, పప్పుధాన్యాలను దిగుమతి చేసుకుంటోంది.అమెరికాకు రాయితీలు కల్పిస్తే, ఇప్పుడున్న మాదిరిగా ఎం.ఎస్.పీ (కనీస మద్దతు ధర)కు రైతుల వద్ద నుంచి పంట ఉత్పత్తులను కొనుగోలు చేయలేమని, ఇది దేశంలో పెద్ద సమస్యగా మారొచ్చని నిపుణులు భావిస్తున్నారు.షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్లనున్నారు. ఆగస్ట్ 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ ఈ పర్యటన జరగనుంది.గతేడాది అక్టోబర్‌లో, రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీ అయ్యారు.2025 జూన్‌లో, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా బీజింగ్‌లో పర్యటించారు. ఆ తర్వాత విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్ కూడా చైనా వెళ్లారు.భారత్, చైనా ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరుచుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని జామియా మిలియా యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్ విభాగ ప్రొఫెసర్ రేష్మీ కాజీ అన్నారు."ఏదైనా దేశం అమెరికాను సవాల్ చేస్తోందంటే, అది చైనానే. ఒకప్పుడు ఈ ప్లేస్‌లో రష్యా ఉండేది. కానీ ఇప్పుడు చైనాతోనే అమెరికాకు అతిపెద్ద ముప్పు. చైనాను ఎదుర్కోవాలంటే అమెరికాకు భారత్ అవసరం."‘‘భారత్, చైనా మధ్య కైలాష్ మానసరోవర్ యాత్ర మళ్లీ మొదలైంది. ప్రధాని మోదీ చైనా పర్యటన తర్వాత, బీజింగ్ - దిల్లీ మధ్య ప్రత్యక్ష విమాన సర్వీస్ కూడా ప్రారంభం కావొచ్చని అనుకుంటున్నా. చైనా ఎప్పటి నుంచో ఇది కోరుతోంది. రానున్న రోజుల్లో వీసా పరిమితులను కూడా ఎత్తేయచ్చు" అని నైనిమా బసు అన్నారు.'ఇదంతా అమెరికాకు మింగుడుపడడం లేదు, రష్యా నుంచి చమురు కొంటున్నారంటూ సాకులు చెబుతోంది. ఒకవేళ రష్యా నుంచి చమురు కొనడాన్ని ఆపేస్తే భారత్‌పై అమెరికా సుంకాలు విధించదా?" అని ఆమె ప్రశ్నించారు.'ప్రధాని మోదీ అమెరికా వెళ్లిన సమయంలో, ట్రంప్ భారత్‌ను టారిఫ్ కింగ్ అని సంబోధించారు. అందువల్ల సుంకాలు విధింపును నిలువరించడం కష్టం. అయితే, దానిని కనీసం పరిమితుల్లోపు ఉంచొచ్చు" అని ఆమె అన్నారు.భారత్ విషయంలో ఈసారి ట్రంప్ కఠినంగా ఉన్నట్లు కనిపిస్తున్నారు. గత పదవీ కాలంలో కాస్త మృదువుగా వ్యవహరించినట్లు కనిపించారు.భారత్, పాక్ మధ్యన తన వల్లే కాల్పుల విరమణ జరిగినట్లు ట్రంప్ పదేపదే చెప్పుకుంటున్నారు, అయితే భారత్ మాత్రం కాల్పుల విరమణలో అమెరికా పాత్ర లేదని స్పష్టం చేసింది."ఆపరేషన్ సిందూర్ విషయంలో ప్రధాని మోదీ తనకు కొంత క్రెడిట్ ఇవ్వాలని, లేదంటే కనీసం ఒక ఫోన్ కాల్ అయినా చేయాలని ట్రంప్ కోరుకున్నారు. కానీ, అది జరగలేదు. ఇది ట్రంప్ ఆగ్రహానికి కారణంగా తెలుస్తోంది" అని బసు అన్నారు.నాన్ టారిఫ్ నిబంధనలపై అమెరికా చాలా కాలంగా తన అసంతృప్తిని వ్యక్తం చేస్తోంది. భారత్‌పై ట్రంప్ అసంతృప్తికి ఇదో పెద్దకారణం. ప్రతి దేశం నాన్ టారిఫులు విధిస్తున్నప్పటికీ , అమెరికా అందులోనూ మినహాయింపు కోరుకుంటోంది."‘‘భారత్ అభివృద్ధి చెందుతున్న దేశం. అమెరికా అభివృద్ధి చెందిన దేశం. అందువల్ల రెండు దేశాలనూ ఒకేలా చూడలేం. దేశీయంగా ఉత్పత్తిని ప్రోత్సహించడంపై భారత్ దృష్టి పెట్టింది" అని ఫైసల్ అహ్మద్ విశ్లేషించారు.

# అన్నీ ఆయనే... అంతా ఆయనే...

**విజయవాడ - సూర్య వాస్తవం**



లోకేశ్.. చంద్రబాబు వారసుడిగా పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఆయన తనను తానూ లీడర్‌గా ప్రూవ్ చేసుకునే విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కావడం లేదు. ఏపీకి నిధులు రాబట్టే విషయంలోనైనా.. అపోజిషన్‌కు కౌంటర్ ఇవ్వడంలో నైనా..చివరికి ఏపీ, తెలంగాణ మధ్య ఉన్న వాటర్ ఇష్యూస్‌పై కూడా తన వెర్షన్ ఏంటో వినిపించి.. ఆయన సెంట్రిక్‌గా చర్చ జరిగేలా చేశారు లోకేశ్.మామూలుగా అయితే పారిశ్రామిక వేత్తలతో భేటీ అయినా..సింగపూర్ పర్యటనకు వెళ్లి పెట్టు బడులు తెచ్చినా సీఎం చంద్రబాబు మీడియా ముందుకు వచ్చి..ఎన్ని పెట్టుబడులు తెచ్చామో.. ఎక్కడెక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయబోతున్నారో క్లియర్ కట్‌గా చెప్పేశారు. కానీ ఈసారి చంద్ర బాబుకు బదులు లోకేశ్ ప్రెస్‌మీట్ పెట్టి.. ఏపీ టు తెలంగాణ.. టీడీపీ టు వైసీపీ వయా జనసేన..ఇలా అన్ని అంశాలపై కన్‌ఫ్యూజన్ లేకుండా క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.సింగపూర్ పర్యటనతో ఏపీకి రూ.45 వేల కోట్ల పెట్టుబడులు రానున్నట్లు చెప్పిన లోకేశ్.. జగన్ హయాంలో మధ్య బ్రాండ్ ఆంధ్ర ప్రదేశ్‌ను పూర్తిగా నాశనం చేశారని ఆరోపించారు. విశాఖను ఐటీ హబ్‌గా డెవలప్ చేయాలనేది తమ ప్లాన్ అని చెప్పుకొచ్చిన ఆయన..ఈ క్రమంలో బనకచర్ల ప్రాజెక్ట్, జగన్ అరెస్ట్ ఇలా అన్ని అంశాలను టచ్ చేస్తూ..లోకేశ్ మాట్లాడిన తీరు ఇప్పుడు చర్చకు దారి తీస్తోంది. ఏ విషయంలోనూ హైరాన పడకుండా చాలా జాగ్రత్తగా మీడియాను అడ్రస్ చేశారు యువనేత.పైగా ప్రభుత్వం తరఫున అఫీషియల్ వాయిస్‌గా ఇన్ అండ్ అన్ని టాపిక్స్‌పై ఆన్సర్ చేశారు. సెన్సిటీవ్ ఇష్యూగా ఉన్న బనకచర్లపై ఏపీ సర్కార్ స్టాండ్‌ను చెప్పేశారు లోకేశ్. రాజకీయ ప్రయోజనాల కోసమే బనకచర్లపై రాద్ధాంతం చేస్తున్నారన్న ఆయన.. సముద్రంలోకి వెళ్లే మిగులు జలాలను ఉపయోగించుకుంటే తప్పేంటి? అంటూ ప్రశ్నించారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతులు తీసుకునే తెలంగాణ ప్రభుత్వం నిర్మించిందా అంటూ కీలక వ్యాఖ్యలు చేసి..బీఆర్ఎస్ లీడర్లు ప్రెస్‌మీట్ పెట్టేలా చేశారు. జగన్ అరెస్ట్ ఉంటుందా అంటూ మీడియా ప్రశ్నిస్తే కూడా అరెస్ట్ ఉంటుందని కానీ..అరెస్ట్ చేయమని కాని చెప్పకుండా చట్టం తన పని తాను చేసుకుంటూపోతుందని చెప్పుకొచ్చారు. టీడీపీలోకి అయినా..ఆ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చినా ఫ్యూచర్ లీడర్ లోకేశే. ఈ విషయంలో అందరికీ క్లారిటీ ఉంది. అందుకే ఇప్పటికే సొంత పార్టీ నేతలు ఆయన డిప్యూటీ సీఎం అని, సీఎం అని ఎలివేషన్ ఇస్తున్నారు. బీజేపీ పెద్దలు కూడా ప్రయారిటీ ఇస్తున్నారు. అయినా లోకేశ్ అవసరం లేని హడావుడి చేయట్లేదు. అలా అని మంత్రులు, వారి అనుచరుల తీరుతో ప్రభుత్వానికి బ్యాడ్ నేమ్ వచ్చేలా బిహేవ్ చేస్తే లైట్ తీసుకోవడం లేదు. ఇటు ప్రభుత్వంలో..అటు పార్టీ పరంగా తన అవసరం ఉన్న దగ్గర అన్నీ తానై మాట్లాడుతున్నారు. నిధుల కోసం కేంద్ర పెద్దలను కలిసి విజ్ఞప్తులు చేస్తూ వస్తున్నారు.మంగళగిరి ఎమ్మెల్యే. ప్రభుత్వంలో కీలక శాఖకు మంత్రి. అక్కడి వరకే పరిమితం కావడం లేదు మినిస్టర్ నారా లోకేశ్. అలా అని మిగతా మంత్రుల శాఖల్లో వేలు పెట్టడం లేదు. డామినేషన్ చూపించట్లేదు. హడావుడి, హంగామా అసలే లేదు. ఆ మధ్య ఢిల్లీ వెళ్లి వరుస పెట్టి కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నిధులు, పెట్టుబడుల కోసం ఏపీ ప్రభుత్వం తరఫున ప్రయత్నాలు చేస్తున్నారు లోకేశ్. బీజేపీ పెద్దలు, కేంద్ర మంత్రులు కూడా చంద్రబాబు వారసుడిగా, ఏపీ మంత్రిగా లోకేశ్ మంచి ప్రయారిటీ ఇస్తుండటం ఆసక్తికరంగా మారింది.ప్రధాని మోదీ విశాఖ పర్యటనలోనూ లోకేశ్‌తో సెపరేటుగా మాట్లాడారు. ఢిల్లీకి వచ్చి తనను కలవాలంటూ అపాయింట్‌మెంట్ కూడా ఇచ్చారు. తాజా ప్రెస్‌మీట్‌తో మరోసారి లోకేశ్ తన మార్క్ చూపించారు. ఏపీ ప్రభుత్వం తరఫున కీలక అంశాలపై చంద్రబాబు తప్ప ఎవరు మాట్లాడినా..ప్రభుత్వం స్టాండ్ ఏంటో అంత క్లారిటీ ఉండకపోవచ్చు. బట్ లోకేశ్ కామెంట్స్‌తో కాళేశ్వరం టు బనకచర్లతో..వైసీపీకి సంబంధించిన అంశాలపై కూడా క్లారిటీ ఇచ్చేశారు. దీంతో చంద్రబాబు తర్వాత లోకేశ్..ఇక పార్టీలో ప్రభుత్వంలో అంతా చిన్నబాబే అంటూ మరోసారి ప్రచారం.

# షర్మిళకు చెక్

## ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్స్

**విజయవాడ - సూర్య వాస్తవం**



ఏపీ పై కాంగ్రెస్ హై కమాండ్ దృష్టి పెట్టిందా? రాష్ట్రంలో పార్టీని గాడిలో పెట్టే ప్రయత్నం జరుగుతోందా? షర్మిలను ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని చావు దెబ్బ తీయాలని భావిస్తున్నారా? వైసీపీని బలహీనపరిచి ఆ స్థానంలోకి రావాలని కాంగ్రెస్ చూస్తోందా? అంటే అవుననే సమాధానం వినిపి స్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఇకనుంచి సీనియర్ల సేవలను వినియో గించుకుని పార్టీని బలోపేతం చేయాలని వైసిపి హై కమాండ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే పార్టీకి ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్లు రావడంతో పాటు ఓ పాతికమంది సీనియర్లతో జంబో కమిటీని ఏర్పాటు చేశారు. షర్మిల సేవలను విస్తృతంగా వాడుకోవడం ద్వారా.. ఆమెను ఈ నాలుగేళ్ల పాటు ప్రజల్లో ఉంచడం ద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలన్న ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉంది. తద్వారా ఏపీలో కాంగ్రెస్ బలం పెంచాలని భావిస్తోంది.ఎన్నికలకు ముందు పిసిసి చీఫ్ గా బాధ్యతలు స్వీకరించారు షర్మిల. ఆమె సీనియర్లను కలుపుకొని వెళ్లడం లేదన్న విమర్శ ఉంది. అదే సమయంలో సీనియర్లు సైతం ఆమెకు సహకారం అందించడం లేదన్న ఆరోపణ కూడా ఉంది. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఏపీ విషయంలో ఒక నిర్ణయానికి వచ్చింది. పిసిసి చీఫ్ గా షర్మిలను కొనసాగిస్తూనే.. వర్కింగ్ ప్రెసిడెంట్గా కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం, మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీలను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు ఓ 25 మందితో కూడిన పొలిటికల్ అడ్వైజరీ కమిటీని కూడా నియమించింది కాంగ్రెస్. వారిని కలుపుకొని ముందుకెళ్లాలని పిసిసి చీఫ్ నకు ఆదేశించింది హై కమాండ్.కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీలో ఓ 25 మందికి చోటు దక్కింది. ఈ కమిటీకి చైర్మన్గా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మాణికం ఠాగూర్ ఉంటారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిల, పిసిసి మాజీ చీఫ్ రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు, కేంద్ర మాజీ మంత్రులు పల్లంరాజు, చింతా మోహన్, జెడి శీలం, కిల్లి కృపారాణి వంటి వారికి చోటు కల్పించారు. వీరితో పాటు కేవీపీ రామచంద్రరావు, జిబి హర్ష కుమార్, తులసి రెడ్డి వంటి సీనియర్లు కూడా ఈ కమిటీలో ఉంటారు. షర్మిలను ముందు పెట్టి పార్టీని నడిపించే బాధ్యత వీరికి అప్పగించనున్నారు. ఇకనుంచి కాంగ్రెస్ పార్టీలో విధానపరమైన నిర్ణయాలు ఈ కమిటీ తీసుకొనుంది.షర్మిల నాయకత్వ బాధ్యతలు మారుస్తారని అంతా ప్రచారం నడిచింది. అయితే అందులో ఎంత మాత్రం నిజం లేదని తేలిపోయింది. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. అయితే ఆ పార్టీ నుంచి చాలామంది నేతలు బయటకు వెళ్లిపోయారు. అవకాశం లేని చాలామంది నేతలు అదే పార్టీలో కొనసాగుతున్నారు. వారంతా సైలెంట్ గా ఉన్నారు. అందుకే షర్మిల కు సహకారం అందించి పార్టీని బలోపేతం చేస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు.. ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ వైపు చూస్తారన్నది ఒక అంచనా. అందుకే ఉత్తరాంధ్రకు చెందిన ఓ మాజీ మంత్రి, రాయలసీమ ప్రాంతానికి చెందిన ఓ బలమైన వ్యక్తిని పార్టీలోకి రప్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. అయితే రాష్ట్రవ్యాప్తంగా వైసీపీలో ఉన్న బలమైన నేతలు కొంతమందిని కాంగ్రెస్ లోకి రప్పించగలిగితే మాత్రం.. ఆ పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయం. కానీ ఆ ప్రయత్నాలు ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

# ఆ ఐదుగురిపైనే భారమంతా

**విజయవాడ - సూర్య వాస్తవం**



వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా పోరాటాలకు సిద్ధమవుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న క్రమంలో.. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు సిద్ధపడుతున్నారు. ప్రజల మధ్యకు వెళ్లేందుకు అన్ని రకాల సన్నాహాలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో పార్టీలో మిగతా నాయకులను క్రియాశీలకం చేస్తున్నారు. అందులో భాగంగా యువతకు ప్రాధాన్యం ఇస్తూ కార్యవర్గాలను నియమిస్తున్నారు. కూటమి దూకుడుగా ఉన్న నేపథ్యంలో యువ నేతలకు అవకాశం ఇవ్వడం ద్వారా.. ధీటుగా ఎదుర్కొంటారని ఆలోచన చేస్తు న్నారు. అందుకే యువజన విభాగాన్ని మరింత పటిష్టం చేశారు జగన్. యువజన విభాగానికి కొత్తగా ఐదుగురు యువనేతలను వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించారు. ఈ మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది.

**కొత్తగా వర్కింగ్ ప్రెసిడెంట్లు..**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్లు గా అన్నం రెడ్డి అదీప్ రాజు, కారుమూరి సునీల్ కుమార్, పేర్ని కిట్టు, భూమన అభినయ్ రెడ్డి, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నియామకం అయ్యారు. వారికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లాలకు బాధ్యులుగా నిర్మించారు. ఆ జిల్లాల్లో పార్టీ బాధ్యతలను అధ్యక్షుడితో కలిసి పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఇప్పటికే రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడిగా తూర్పుగోదావరి జిల్లాకు చెందిన జక్కంపూడి రాజా కొనసాగుతున్నారు. ఈయన మాజీ ఎమ్మెల్యే కూడా.

- అన్నం రెడ్డి అదీప్ రాజుకు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి బాధ్యతలు అప్పగించారు.
- కారుమూరి సునీల్ కుమార్ కు కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల బాధ్యతలు అప్పగించారు.
- పేర్ని కిట్టుకు కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల బాధ్యతలు ఇచ్చారు.
- భూమన అభినయ రెడ్డికి ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల బాధ్యతలు ఇచ్చారు.
- బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి వైయస్సార్ కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల బాధ్యతలను కేటాయించారు.

# ఉరవకొండ అభివృద్ధికి కృషి

- అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపలే హంద్రీనీవా కాలువని రెండింతల సామర్థ్యానికి పెంచాం
- రాష్ట్రానికి మంత్రినైనా ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధికి మొదటి కూలీగానే పని చేస్తా..
- మంత్రి పయ్యావుల కేశవ్



**అనంతపురం కలెక్టరేట్ – సూర్య వాస్తవం, ఆగస్టు 08 :** తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపలే హంద్రీనీవా కాలువని రెండింతల సామర్థ్యానికి పెంచామని రాష్ట్ర ఆర్థిక అండ్ ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శుక్రవారం వజ్రకరూరు మండలం శ్రీరామనగర్ మజారా పదవ వార్డు (బొడిసానిపల్లి) గ్రామంలో శ్రీఆంజనేయ స్వామి, నాగప్రతిష్ట, ధ్వజస్తంభ శిఖర మరియు గ్రామశిల ప్రతిష్ట, శ్రీరామనగర్ కాలనీ ప్రారంభోత్సవ కార్యక్ర మంలోన్ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఈ శుభ కార్యక్రమంలో పాలు పంచు కోవడం చాలా సంతోషం అన్నారు. శ్రీ ఆంజనేయ స్వామి గుడి ప్రారంభోత్సవం, కొత్తగా ఒక గ్రామం 40 ఇళ్లు నివసించేలా ఏర్పాటు చేసుకోవడం ఆనంద`కరమన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో ఏ అభివృద్ధి కార్యక్రమం జరిగినా అందులో పాలు పంచుకోవడం తనకెంతో సంతోషమని, 1994 నుంచి ఇప్పటివరకు రాజకీయ అభివృద్ధిలో, ప్రతి దశలో ప్రజలంతా నన్ను ఆశీర్వదిస్తూ వచ్చారన్నారు. రాజకీయ ఎదుగుదలలో ఇంతటి మహోన్నత స్థాయికి తీసుకురావడానికి సహకరించిన నాయకులకు, ఉరవకొండ నియోజకవర్గం ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి మొదటి కూలీగానే పని చేస్తానని తాను ఎప్పుడూ చెబుతూ ఉంటానని, సమస్యలను పరిష్కారం చేయాలంటే నాపై ఉన్న నమ్మకం ఏ మాత్రం వమ్ము కానీయకుండా, మీ అందరి ఆశలు, ఆకాంక్షల్ని తీర్చడానికి భగవంతుడు శక్తి ఇచ్చిన మేరకు తాను పనిచేస్తానన్నారు. "మనుషులకు చేపలు తెచ్చి పెట్టడం కాదు.. చేపలు పట్టడం నేర్పించమని కార్ల్ మార్క్స్ చెప్పారని", మనుషులను వారి కాళ్లపై వాళ్లు నిలబడేలా చేయాలన్నారు. 2019 ఎన్నికలకు ముందు మాజీ ముఖ్య మంత్రి జగన్ ఉరవకొండకి వచ్చి అధికారంలోకి వస్తే మూడు నెలల్లో హంద్రీనీవా పనులు ప్రారంభిస్తామని చెప్పారని, అయితే ఐదేళ్లలో ఒక గంప మన్ను తీయలేదన్నారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది లోపల ఆరు మోటర్ల నుంచి 12 మోటర్లకు వాడుకునేలా కాలువని రెండింతల సామర్థ్యానికి తీసు కువెళ్లడం జరిగిందని, అది తమ ప్రభుత్వానికి ఉరవ కొండ నియోజకవర్గం అభివృద్ధి పట్ల ఉన్న చిత్తశుద్ధి అన్నారు. తాను ఎక్కడ ఉన్న తన మనసు ఇక్కడే ఉంటు ందని, నియోజకవర్గ అభివృద్ధిలో పాలుపంచు కుంటా నన్నారు. ఈరోజు హంద్రీనీవా మెయిన్ కెనాల్ ని పూర్తి చేశామని, తర్వాత పిల్ల కాలువలకు వెళతామని, రోడ్లు వేస్తున్నామని, స్కూల్ భవనాలను రూపుదిద్దే ప్రయత్నం చేస్తున్నామని, చెప్పినట్టుగానే ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం ఇచ్చామని, పెన్షన్లను 4,000 చేశామన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేయడంలో రూపాయి ఎలా తీసుకురావాలి, ఎలా ఖర్చు పెట్టాలో నేర్పించే మహిళలే తనకు స్ఫూర్తి అని అన్నారు. 10 లక్షల కోట్ల అప్పు ఉండి, లక్ష కోట్ల బిల్లులున్నా ఉన్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పెన్షన్ల పెంపు పథకాలన్నీ అమలు చేస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తాము ప్రజల కోసమే కష్టమైన పని చేస్తున్నామన్నారు. ప్రజలు, రైతుల జీవితాల్లో వెలుగు రావాలని హంద్రీనీవా కాలువని వెడల్పు చేశామని, తాను వస్తూ కాలవలో నీళ్లు చూస్తే సంతోషం వేసిందన్నారు. గతంలో అభివృద్ధి పనులు చేయలేదని, గతానికంటే రెండింతలు సంక్షేమాన్ని అమలు చేస్తున్నామన్నారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అనునిత్యం చెబుతున్నారని, అందుకు అనుగుణంగా భవిష్యత్తు కోసం, రేపటి తరం కోసం తాము కష్టపడి పని చేస్తున్నామన్నారు. రైతులు, మహిళల జీవితాల్లో మార్పు రావాలని లక్ష్యంగా కృషి చేస్తున్నామని, చెప్పినటువంటి మాటను ఎంత కష్టమైనా నిలబెట్టుకుంటామన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో అభివృద్ధిని ఇప్పటికే పరుగులు పెట్టిస్తున్నామన్నారు. గత ఐదేళ్లలో ఉరవకొండ పట్టణంలో 15 రోజులకు ఒకసారి నీళ్లు ఇచ్చేవారని, తమ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం కాలంలోనే, నూరు రోజుల్లోనే తాము పని చేసి రోజు విడిచి రోజు ఉరవకొండ పట్టణంలో నీరు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గం అభివృద్ధిని మరింత ముందుకు తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



## పుతిన్‌కు ప్రధాని మోదీ ఫోన్... భారత్‌కు రావాలని ఆహ్వానం

- రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రధాని మోదీ ఫోన్ సంభాషణ
- అమెరికా ఆంక్షల నేపథ్యంలో చర్చలకు ప్రాధాన్యం
- ఉక్రెయిన్ సంక్షోభంపై చర్చించిన ఇరువురు నేతలు
- శాంతియుత చర్చలే పరిష్కారమని భారత్ స్పష్టీకరణ
- ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై దృష్టి
- వార్షిక సదస్సుకు పుతిన్‌కు మోదీ ఆహ్వానం

**న్యూఢిల్లీ– సూర్యవాస్తవం, ఆగస్టు 8:**

రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్న భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు విధించిన కీలక తరుణంలో, ప్రధాని నరేంద్ర మోదీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్‌లో సంభాషించారు. ఈ పరిణామం అంతర్జాతీయ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇరువురు దేశాధినేతల మధ్య జరిగిన ఈ సంభాషణలో పలు వ్యూహాత్మక అంశాలు చర్చకు వచ్చాయి.

ఈ సంభాషణ సందర్భంగా, ఉక్రెయిన్‌లో నెలకొన్న తాజా పరిస్థితులను ప్రధాని మోదీకి పుతిన్ వివరించినట్లు తెలిసింది. అయితే, ఈ సంక్షోభానికి శాంతియుత చర్చల ద్వారానే పరిష్కారం సాధ్యమవుతుందని భారత్ తన స్థిరమైన వైఖరిని మరోసారి పునరు ద్ఘాటించింది. వివాద పరిష్కారానికి హింస మార్గం కాదని భారత్ మొదటి నుంచి చెబుతున్న విషయం తెలిసిందే. ఇరు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లే మార్గాలపై కూడా ఇరువురు నేతలు చర్చించుకున్నారు. భారత్–రష్యాల మధ్య ఉన్న ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసేందుకు కట్టుబడి ఉన్నామని వారు స్పష్టం చేశారు. ఈ క్రమంలో, ఈ ఏడాది చివర్లో జరగనున్న 23వ భారత్–రష్యా వార్షిక సదస్సులో పాల్గొనేందుకు భారత్‌కు రావాల్సిందిగా అధ్యక్షుడు పుతిన్‌ను ప్రధాని మోదీ సాదరంగా ఆహ్వానించారు.

## నాణ్యత లోపిస్తే కఠిన చర్యలే!

- హోటళ్లకు మంత్రి నాదెండ్ల హెచ్చరిక..
- ఆహార నాణ్యత పాటించని హెూటళ్లపై కఠిన చర్యలు తప్పవన్న మంత్రి
- విశాఖలో 51 రెస్టారెంట్లలో 44 నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు వెల్లడి
- హానికర పదార్థాలతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆందోళన
- ఈ అంశంపై ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం అధికారులకు ఆదేశాలు జారీ
- బయట ఆహారం తినేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన




**విశాఖపట్నం– సూర్యవాస్తవం, ఆగస్టు 8:** రాష్ట్రంలోని హెూటళ్లు, రెస్టారెంట్లు, ఫుడ్ కోర్టులలో ఆహార నాణ్యతా ప్రమాణాలను గాలికొదిలితే కఠిన చర్యలు తప్పవని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రంగా హెచ్చ రించారు. ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని, ఈ విషయంలో ఏమాత్రం ఉపే క్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల విశాఖ పట్నంలో నిర్వహించిన తనిఖీలలో వెలుగు చూసిన వాస్తవాలు ఆందోళన కలిగిస్తున్నాయని మంత్రి తెలిపారు. అక్కడ తనిఖీ చేసిన 51 రెస్టారెంట్లలో ఏకంగా 44 చోట్ల ఆహార నాణ్యతా నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తున్నట్లు అధికారులు గుర్తించారని ఆయన వివరించారు. పాడై పోయిన ఆహారాన్ని వడ్డించడం, పరిశుభ్రత పాటించ కపో వడం, హానికర రంగులు వాడటం వంటి అనేక లోపాలను గుర్తించి, వాటిపై చర్యలకు అవసరమైన ఆధారాలు సేక రించినట్లు పేర్కొన్నారు.

"కొన్ని హోటళ్ల నిర్వాహకులు నాసిరకం, హానికరమైన పదార్థాలను వంటకాలలో కలుపుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. దీనివల్ల ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు" అని నాదెండ్ల మనోహర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం కూడా చర్చించిందని, నిబంధనలు పాటించని సంస్థలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలను ముమ్మరం చేస్తామని, నిబంధనలు మీరినట్లు తేలితే ఎంతటి పెద్ద సంస్థలపై అయినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రజలు కూడా బయట ఆహారం తీసుకునేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, నాణ్యతపై ఏమాత్రం అనుమానం వచ్చినా అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## ఆధారాలు సమర్పించండి లేదా క్షమాపణ చెప్పండి - రాహుల్‌కు ఈసీ సవాల్..

- ఓటర్ల జాబితాలో అక్రమాలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపణలు
- రాహుల్ విశ్లేషణ అసంబద్ధమన్న ఎన్నికల సంఘం
- ఆధారాలతో ప్రమాణపూర్వకంగా
- ఇదంతా రాజకీయ నాటకమంటూ బీజేపీ విమర్శ

**బెంగళూరు– సూర్యవాస్తవం, ఆగస్టు 8:**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన ఓటర్ల జాబితా అక్రమాల ఆరోపణలపై భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) తీవ్రంగా స్పందించింది. రాహుల్ విశ్లేషణను 'అర్థం పర్థం లేనిది'గా అభివర్ణించిన ఈసీ, ఆయన తన ఆరోపణలకు కట్టుబడి ఉంటే ప్రమాణపూర్వకంగా ఫిర్యాదు చేయాలని, లేనిపక్షంలో దేశానికి క్షమాపణ చెప్పాలని శు క్రవారం సవాల్ విసిరింది. గురువారం సాయంత్రం జరిగిన 'ఇండియా' కూటమి సమావేశంలో రాహుల్ గాంధీ, 2024 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కర్ణాటకలోని ఓ అసెంబ్లీ సెగ్మెంట్‌లో భారీగా ఓట్ల అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ఒక ప్రజెంటేషన్ ఇచ్చారు. తమ సర్వేలో ఒకే ఓటరు పేరు పలుమార్లు నమోదు కావడం, ఇతర రాష్ట్రాల ఓటర్ల జాబితాలోనూ అదే వ్యక్తి పేరు ఉండటం, ఉనికిలో లేని చిరునామాలు, ఒకే ఇంటి నంబర్‌పై వందలాది ఓట్లు, ఫొటోలు సరిగా లేని గుర్తింపు కార్డులు, కొత్త ఓటర్ల కోసం ఉద్దేశించిన ఫారం–6 దుర్వినియోగం వంటి అనేక అవకతవకలను గుర్తించినట్లు ఆయన వివరించారు.

అంతేకాకుండా, అధికార బీజేపీకి ప్రయోజనం చేకూర్చేలా ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను రూపొందించిందని, డిజిటల్ ఓటర్ల జాబితాను తమకు ఇవ్వడానికి నిరాకరించిందని రాహుల్ ఆరోపించారు. ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. "రాహుల్ గాంధీ తన విశ్లేషణను, ఈసీపై చేసిన ఆరోపణలను నిజమని నమ్మితే, ప్రమాణ పత్రంపై సంతకం చేయడానికి ఎలాంటి అభ్యంతరం ఉండకూడదు. ఒకవేళ ఆయన సంతకం చేయకపోతే, ఆయన తన విశ్లేషణను నమ్మడం లేదని స్పష్టమవుతుంది. ఆ పక్షంలో ఆయన దేశానికి క్షమాపణ చెప్పాలి. ఆయన ముందు ఈ రెండే మార్గాలున్నాయి" అని ఈసీ వర్గాలు స్పష్టం చేశాయి. ఈ వ్యవహారంపై బీజేపీ కూడా స్పందించింది. రాహుల్ గాంధీ తన ఆరోపణలకు సంబంధించిన అనర్హుల జాబితాను ఎందుకు సమర్పించడం లేదని బీజేపీ మీడియా సెల్ చీఫ్ అమిత్ మాలవీయ ప్రశ్నించారు. "ఆయన ఆధారాలు సమర్పించడంలో విఫలమైతే, ఇదంతా కేవలం రాజకీయ నాటకమని స్పష్టమవుతుంది. ప్రజల మనసుల్లో సందేహాలు రేకెత్తించి, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించే రాజ్యాంగబద్ధ సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయడానికే ఆయన ప్రయత్నిస్తున్నారు" అని మాలవీయ విమర్శించారు.

### వైసీపీకి పులివెందులలో

## ఓటమి భయం పట్టుకుంది: మంత్రి సవిత

- వైసీపీ నేతలపై మంత్రి సవిత ఫైర్
- డైవర్షన్ పాలిటిక్స్‌తో గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శ
- వైసీపీ దాడుల వల్లే సునీత పులివెందులకు రాలేకపోతున్నారని వ్యాఖ్య
- దాడులు చేసి ఆ నిందను టీడీపీపై మోపుతున్నారని ఆరోపణ
- సూపర్ సిక్స్ పథకాలతో పులివెందులలో టీడీపీ గెలుపు ఖాయమని ధీమా



**అమరావతి– సూర్యవాస్తవం, ఆగస్టు 8:** పులివెందులలో వైసీపీ నాయకులు ఓటమి భయంతో డైవర్షన్ రాజకీయాలకు తెరలేపారని రాష్ట్ర మంత్రి సవిత తీవ్రస్థాయిలో ఆరోపించారు. జడ్పీటీసీ ఎన్నికల్లో ఓడిపోతామనే ఆందో ళనతోనే వైసీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా గందరగోళం సృష్టిస్తూ, ఆ నిందను టీడీపీపై మోపే ప్రయత్నం చేస్తు న్నారని ఆమె విమ ర్శించారు. పులివెందులలో నెలకొన్న పరిస్థితులపై మంత్రి సవిత మాట్లాడుతూ, "వైసీపీ నాయకులు చేస్తున్న దౌర్జన్యాలు, బెదిరింపుల కారణంగా వైఎస్ వివేకానంద రెడ్డి జయంతి కార్యక్రమానికి హాజర య్యేందుకు ఆయన కుమార్తె సునీత కూడా భయప డుతున్నారు. గత మూడు రోజులుగా జరుగుతున్న దాడుల వెనుక వైసీపీ నేతలే ఉన్నారు. వారే దాడులు చేయించి, దాన్ని టీడీపీకి అంట గట్టాలని చూస్తున్నారని సునీత ఆవేదన వ్యక్తం చేశారు" అని సవిత తెలిపారు. పులి వెందులలో టీడీపీ గెలుపు ఖాయమని మంత్రి సవిత ధీమా వ్యక్తం చేశారు. "గత ఏడాదిగా పులివెందులలో ప్రశాంత వాతావరణం నెల కొంది. మా సూపర్‌సిక్స్ పథకాలకు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఈ సాను కూలతల నేపథ్యంలో ఇక్కడి రెండు స్థానాలనూ టీడీపీ కైవసం చేసుకుంటుంది. ఈ నిజాన్ని జీర్ణించు కోలేకే వైసీపీ నేతలు ధర్నాలు చేయడం, పోలీసులను బెదిరించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు" అని ఆమె పేర్కొన్నారు. 'జగన్ రప్పా.. రప్పా' వంటి నినాదాలు, వైసీపీ నేతల అసభ్యకర వ్యాఖ్యలను రాష్ట్ర ప్రజలు గమని స్తున్నారని, టీడీపీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్యబద్ధంగానే ఎన్నికలను ఎదుర్కొంటుందని మంత్రి సవిత స్పష్టం చేశారు.

# వైజాగ్‌లో పేకాట క్వీన్స్



**విశాఖపట్టణం– సూర్య వాస్తవం:** కాలం మారిపోయింది. ఎన్నో రకాల రుగ్మతలు సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయి. ముఖ్యంగా మానవ తప్పిదాలు పెరుగుతున్నాయి. జూదమాటలతో పాటు వ్యసనాల బారిన ఎక్కువ మంది పడుతున్నారు. అయితే ఇప్పుడు మహిళలు కూడా వ్యసనాల బారిన పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. విశాఖపట్నంలోజూదం ఆడుతూ ఆరుగురు మహిళలు పోలీసులకు పట్టుబడటం విశేషం. ఇప్పటివరకు పురుషులే జూద మాటలు ఆడడం చూస్తుంటాం. కానీ ఇప్పుడు మహిళలు సైతం అనుసరించడం ఆందోళన కలిగిస్తోంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఓ భర్త, ఇంట్లో భార్య రోజూ బయటకు వెళ్లి రావడాన్ని గమనిస్తూ, పేకాట ఆడుతోందని అనుమానంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మొదట్లో స్థానిక పోలీసు స్టేషన్లో అతని ఫిర్యాదును పట్టించుకోకపోయినా, పైఅధికారి స్థాయిలో చెప్పడంతో వ్యవహారం ఊహించని మలుపు తిరిగింది. చివరకు పోలీసుల దాడిలో అసలు గుట్టు వెలుగులోకి వచ్చింది. పట్టుబడిన వారు ఎవరూ ఊహించని విధంగా మహిళలు కావటం, అంతా ఒకే ప్రాంతంలో కూర్చుని పేకాట ఆడుతుండటం స్థానికులను ఆశ్చర్యకితులను చేసింది. గుట్టు చప్పుడు కాకుండా? గుట్టు రట్టు విశాఖలోని ఒక నివాస భవనం పేకాట 'అడ్డా'గా మారింది. నిత్యం పేకాట ఆడుతున్న ఆరుగురు మహిళలు లలిత నగర్ ప్రాంతంలోని ఓ ఇంట్లో రొటీన్‌గా జూదంలో మునిగిపోయారు. అయితే మామూలుగా ఎవరికీ అనుమానం రాకుండా వ్యవహరిస్తూ వస్తుండగా, భర్త తన భార్యపై పెట్టిన అనుమానం పోలీసులకు ఫిర్యాదుగా మారింది. టాస్క్ ఫోర్స్ రంగంలోకి.. ఆరుగురు మహిళలు అదుపులోకి భర్త ఫిర్యాదు తర్వాత నగరంలోని టాస్క్ ఫోర్స్ పోలీసులు సీక్రెట్‌గా సమాచారం సేకరించి, లలిత నగర్‌లో ఆ ఇంటిపై దాడి చేశారు. సరిగ్గా అందరూ ఆటలో ఉండగా.. పోలీసులు అక్కడికి చేరుకొని ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.22,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు, దర్యాప్తు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇప్పటివరకు ఆ మహిళల వివరాలు సేకరించి, స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. అంతే కాకుండా, ఈ గృహం ఎవరిది? ఇలాంటివే ఇంకెన్ని ఉన్నాయన్న కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. పట్టుబడిన మహిళలు సంతానంతో ఉన్న గృహిణులు కావటం, ఆర్థిక అవసరాలు లేదా మోజు కారణంగా ఇలా జరిగిందా అన్నదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇంటి తలుపులు మూసుకుని.. పేకాటలో మునిగిన రాణులు ఈ ఘటన వెలుగులోకి రావడంతో ఆ ప్రాంత ప్రజలలో ఆందోళన నెలకొంది. ఇక్కడ ఇలాంటి పనులు జరుగుతున్నాయనేది ఊహించలేదు.. గృహిణులు ఇలాంటివి చేస్తే పిల్లలకు ఏం బుద్ధి వస్తుంది? అంటూ కొంతమంది స్థానికులు మాట్లాడారు. ఇక పట్టుబడిన మహిళల కుటుంబ సభ్యులు మాత్రం మౌనమే వహిస్తున్నారు. ఆడవాళ్లు ఇలాంటివి చేస్తే కుటుంబం నాశనం అవుతుందని కొంతమంది వ్యాఖ్యానిస్తున్నారు. విశాఖపట్నం లలితా నగర్ ప్రాంతంలో ఓ ఇంట్లో మహిళలు గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే నాలుగో పట్టణం పోలీసులు రంగంలోకి దిగారు. టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి దగ్గర నుంచి 22వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానికంగా ఈ ఘటన కలకలం రేపింది. అయితే ఈ మహిళలు తరచూ వారి ఇళ్లలో పేకాట ఆడుతున్నట్లు తెలుస్తోంది. ఓ అజ్ఞాత వ్యక్తి పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు రంగంలోకి దిగి అరెస్టు చేసినట్లు ప్రచారం జరుగుతోంది.అయితే ఈ ఆరుగురు మహిళల్లో ఓ మహిళ భర్త గతంలోనే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఎటువంటి చర్యలు లేకపోవడంతో నేరుగా పోలీసు ఉన్నతాధికారికి ఫిర్యాదు చేయగా.. వారు యాక్షన్ లోకి దిగినట్లు సమాచారం. లలితా నగర్ ప్రాంతంలో ఒక భవనంలో మినీ పేకాట క్లబ్ నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అక్కడ నిత్యం మహిళలు కనిపిస్తుంటారు. గతంలో ఓసారి మహిళలు పేకాడుతూ పట్టుపడగా పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి విడిచి పెట్టారట. ఇప్పుడు నేరుగా కుటుంబ సభ్యుడే ఫిర్యాదు చేయడంతో.. నేరుగా పోలీసులు రంగంలోకి దిగారు. మహిళలను అరెస్టు చేశారు. అయితే పేకాట ఆడుతూ మహిళలు పట్టుబడడం విశాఖలో మాత్రం సంచలనంగా మారింది.

# ఫ్యాన్ గూటికి వర్మ నిజమెంత



**కాకినాడ– సూర్య వాస్తవం:** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం అనగానే వెంటనే గుర్తుకు వచ్చేది ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఆ తరువాత అక్కడ టీడీపీ తరపున నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉన్న వర్మ. తన సీటు పవన్ కల్యాణ్ కోసం త్యాగం చేయడమే కాదు.. దగ్గరుండి పవన్ కల్యాణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు వర్మ చేసిన కృషిని ఎవ్వరూ కదనలేరు. ఎందుకంటే పిఠాపురం నియోజకవర్గం వర్మతో అంతలా అనుబంధం కలిగి ఉంటుంది.పిఠాపురానికి రెండు సార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన వర్మ ఒకసారి స్వంతంత్ర్య అభ్యర్థిగా మరోసారి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి భారీ మెజార్టీతో విజయం సాధించారు. అలాంటి వర్మపై పిఠాపురం నియోజకవర్గంలోనే కాదు కాకినాడ జిల్లా వ్యాప్తంగా సోషల్ మీడియాలో ఓ ప్రచారం జరుగుతోంది. ఆయన వైసీపీలోకి వెళ్తున్నారనే ప్రచారం జోరందుకుంది. కూటమిలో ప్రాధాన్యత ఇవ్వడం లేదనే అసంతృప్తితో వర్మ ఉన్నారని అందుకే పక్కచూపులు చూస్తున్నారని ఆ ప్రచారం సారాంశం.వర్మ టీడీపీకి వీరాభిమాని. చంద్రబాబు, లోకేష్ అంటే ఎంతో ఇష్టం. అలాంటి వర్మ పార్టీ మారడం అనేది ఫేక్ ప్రచారంగా చాలా మంది కొట్టిపారేస్తున్నారు. అయితే పవన్ కల్యాణ్‌ను గెలిపించడంలో వర్మ పాత్ర లేదని ఎవరూ కాదనలేని నిజం. ఆ తర్వాత కూటమి ఆయనకు ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఇవ్వడం లేదనే విమర్శ ఉంది. ఆయనకు ఇస్తామన్న ఎమ్మెల్సీ పదవి ఇంతవరకు చర్చకు రాలేదు. జనసేన నాయకులు ఆయనపై విమర్శలు చేయడం వంటి పరిణామాలు జరుగుతున్న ప్రచారం నిజమని నమ్మేవాళ్లు లేకపోలేదు.మాజీ ఎమ్మెల్యే, పిఠాపురం టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వర్మ వైసీపీలో చేరుతున్నారన్న ఆరోపణలు గందరగోళానికి తెరలేపాయి. నిజంగానే వర్మ టీడీపీను వదిలి వైసీపీలో చేరుతున్నారా.. అనే చర్చ కూడా పిఠాపురం నియోజకవర్గంలోనే కాదు మొత్తం కాకినాడ జిల్లాలో సాగుతోంది. మొన్నటి ఎన్నికల్లో వర్మను కూటమి ప్రభుత్వం ఉపయోగించుకుని కరివేపాకులా తీసేస్తుందని, ఇస్తానన్న ఎమ్మెల్సీ పదవిని కూడా ఇవ్వలేదని, జనసేన ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబు వ్యాఖ్యలు ఇలా వర్మను పూర్తిగా అసంతృప్తిలోకి నెట్టాయని అంటున్నారు. ఈ కారణంతోనే ఆయన టీడీపీకి రాజీనామా చేసి వైసీపీలో చేరుతున్నారని సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతోంది.వర్మపై కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని పిఠాపురం టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. కావాలని ఆయన్ని రాజకీయంగా దెబ్బ తీసేందుకు ఇలాంటి ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారని అంటున్నారు. విమర్శలతో ఆగకుండా పిఠాపురం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో భారీగా తరలివచ్చిన వర్మ అభిమానులు, అనుచరులు సోషల్ మీడియా, యూట్యూబ్‌లో తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తులపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.వర్మ టిడిపికి రాజీనామా చేస్తున్నారని, వైసీపీలోకి చేరుతున్నారని వంటి కల్పిత వార్తలను ప్రచారం చేసి, ఆయన రాజకీయ భవిష్యత్తును దెబ్బతీసేలా తప్పుడు వార్తలను ఇటీవల ప్రచారం చేశారు. పిఠాపురం టిడిపి నాయకులు ఈ తప్పుడు వార్తలను తీవ్రంగా ఖండించారు. సోషల్ మీడియాలో ఆధారం లేని వార్తలను ప్రచారం చేసి, వర్మ వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీసేందుకు ప్రయత్నించిన వారిపై పోలీసులకు అందిన ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# డ్రోన్స్ సాయంతో ట్రాఫిక్ కంట్రోల్



**విజయవాడ–సూర్య వాస్తవం:** విజయవాడ ట్రాఫిక్ పోలీస్ శాఖ టెక్నాలజీని వినియోగించడంలో మరో దశలోకి ప్రవేశించింది. ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా నగర ట్రాఫిక్ విభాగానికి ఆధునిక పరికరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన 14 డ్రోన్లు, 350 బ్యాటన్ లైట్లు, 720 పోలీస్ క్యాప్స్ అధికారికంగా అందజేశారు. తర్వాత 40 కొత్త ట్రాఫిక్ పాట్రోల్ వాహనాలకు పచ్చజెండా ఊపి సేవలోకి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డీజీపీ గుప్తా మాట్లాడుతూ, విజయవాడ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ, హెల్మెట్ డ్రైవ్స్, శాంతి భద్రతల పరిరక్షణలో అత్యుత్తమంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ట్రాఫిక్ సిబ్బంది ఎండ, వర్షం, కాలుష్యానికి లోనై సమర్పణతో పనిచేస్తున్న తత్వాన్ని గుర్తించి, వారి సేవలను ప్రశంసించాల్సిందే అన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో టెక్నాలజీ ప్రాముఖ్యత.. విజయవాడ పోలీసులు ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నారని, నేర నిరోధంలో, ట్రాఫిక్ నియంత్రణలో టెక్నాలజీ ప్రాముఖ్యత పెరిగిందన్నారు. ఆయన డ్రోన్ల పనితీరును స్వయంగా తనిఖీ చేశారు. విజయవాడ నగరం ఇప్పటికే "అస్త్రామ్" అనే ఎఆర్ ఆధారిత వ్యవస్థను విజయవంతంగా ప్రయోగించిందని, విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దాన్ని వినియోగించారని వివరించారు. ఈ విజయవంతమైన మోడల్‌ను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు డీజీపీ స్పష్టం చేశారు. విజయవాడ తరహా ఇతర నగరాల్లోనూ త్వరలో.. ప్రతి పోలీస్ స్టేషన్‌లో కనీసం ఒక డ్రోన్ ఉండేలా చర్యలు తీసుకున్నామని, అత్యవసర పరిస్థితుల్లో వీటిని నిఘా, రక్షణకోసం వినియోగిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు తెలిపారు. సీసీటీవీలు, డ్రోన్లు, ఇతర ఆధునిక పరికరాలను విరాళంగా అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. టెక్నాలజీ ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలు, నేరగాళ్లను వేగంగా గుర్తించగలుగుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ శాఖకు సంబంధించిన దృక్పథం మారిందని, ప్రజల భద్రతకు టెక్నాలజీ సహకారంతో మరింత సమర్థవంతంగా స్పందించగలుగుతున్నామని అధికారులు పేర్కొన్నారు. విజయవాడ తరహా మోడల్‌ను రాష్ట్రంలోని ఇతర నగరాల్లోనూ త్వరలో అమలు చేయనున్నట్టు తెలుస్తోంది.

# ఎస్సీఓ సదస్సుకు రండి...

(మొదటిపేజీ తరువాయి)

సెప్టెంబర్ 1 తేదీల్లో టియాంజిన్‌లో ఎస్సీఓ సదస్సు జరగనుంది. ఈ సమావేశానికి భారత ప్రధాని మోదీ వస్తున్న విషయాన్ని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి గువో జియాకున్ బీజింగ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ధృవీకరించారు. "ఎస్సీఓ టియాంజిన్ సదస్సు కోసం ప్రధాని మోదీ చైనాకు రావడాన్ని మేము స్వాగతిస్తున్నాం. అన్ని సభ్య దేశాల సమష్టి కృషితో ఈ సదస్సు విజయవంతమవుతుందని, ఎస్సీఓ కొత్త దశలోకి ప్రవేశి స్తుందని విశ్వసిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు.

గల్వాన్ ఘర్షణల అనంతరం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దాదాపు నాలుగేళ్ల పాటు సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగాయి. అయితే, ఇటీవలే వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ) వెంబడి గస్తీ విషయంలో ఇరు దేశాల మధ్య ఒక అంగీకారం కుదరడంతో ప్రతిష్టంభన వీడింది. ఈ సానుకూల వాతావరణంలోనే ప్రధాని మోదీ పర్యటన ఖరారైంది. 2019 తర్వాత మోదీ చైనాలో పర్యటించడం ఇదే ప్రథమం. ఈ పర్యటనకు ముందు, ఇరు దేశాల మధ్య సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చేందుకు ఉన్నత స్థాయి సమావేశాలు జరిగాయి. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఇటీవలే చైనాలో పర్యటించారు. ముఖ్యంగా, ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరిని విడనాడాలని, లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అజిత్ దోవల్ ఎస్సీఓ భద్రతా సలహాదారుల సమావేశంలో గట్టిగా నొక్కి చెప్పారు. భారత్, చైనా, రష్యా, పాకిస్థాన్ సహా మొత్తం పది దేశాలు సభ్యులుగా ఉన్న ఎస్సీఓను 2001లో స్థాపించారు. ఈసారి టియాంజిన్‌లో జరిగే సదస్సు, సంస్థ చరిత్రలోనే అతిపెద్దదిగా నిలవనుందని చైనా వెల్లడించింది. సుమారు 20 దేశాల నేతలు, 10 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమాలలో పాల్గొననున్నారు.

# వైసీపీపై ఉన్న కోపాన్ని విగ్రహాల మీద చూపిస్తారా?

**- నందిగామ గాంధీ సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహాన్ని తొలగించారన్న షర్మిల**

**- వైఎస్ఆర్... వైసీపీ సొంతం కాదని స్పష్టీకరణ**

**- కూటమి ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం అని విమర్శలు**

**అమరావతి– సూర్య వాస్తవం, ఆగస్టు 8 :**నందిగామ గాంధీ సెంటర్‌లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని తొలగించిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వైసీపీపై ఉన్న రాజకీయ కోపాన్ని ప్రజానాయకుడు వైఎస్ఆర్ విగ్రహాలపై చూపించడం దారుణమని ఆమె విమర్శించారు."వైఎస్ఆర్ గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చివరి క్షణం వరకు ప్రజల కోసం తన ప్రాణాలను అర్పించారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికి దిశానిర్దేశం చేశాయి. అలాంటి మహానేత పేరు పెట్టుకున్నంత మాత్రాన వైఎస్ఆర్... వైసీపీ సొంతం కాదు, పేటెంట్ హక్కు కాదు. తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడి విగ్రహాలను కూల్చడం ఎక్కడి దిక్కుమాలిన చర్య?" అని షర్మిల ప్రశ్నించారు. నందిగామ గాంధీ సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహం చుట్టూ వైసీపీ ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాలను తొలగించడంపై తమకు అభ్యంతరం లేదని, కానీ అదే సాకుతో విగ్రహాన్ని తొలగించడం దుర్మార్గమని ఆమె స్పష్టం చేశారు. "మహానేత మరణం తర్వాత నాటి ప్రభుత్వం గాంధీ సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహాన్ని ప్రతిష్టించింది. ఇప్పుడు ఆ విగ్రహాన్ని తొలగించడం కూటమి ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం" అని ఆమె వ్యాఖ్యానించారు.వైఎస్ఆర్ విగ్రహాలను కూల్చడం ద్వారా ప్రజాభిమానాన్ని దెబ్బతీయాలన్న ఉద్దేశం స్పష్టమవుతోందని షర్మిల విమర్శించారు. "వైసీపీకి వైఎస్ఆర్ విగ్రహాలకు సంబంధం లేదు. ఆ విగ్రహాలను కూల్చడం ద్వారా ప్రజల మనోభావాలను అవమానపరుస్తున్నారు. తొలగించిన చోట వెంటనే రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలి. లేకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరిస్తున్నాం" అని ఆమె హితవు పలికారు.

# ఈ నెల 13న అల్పపీడనం...

**- ఏపీకి భారీ వర్ష సూచన- నేడు ఆరు జిల్లాల్లో పిడుగులతో కూడిన వానలు- ద్రోణి ప్రభావంతో రాష్టంలో విస్తారంగా వర్షాలు**

**- వచ్చే బుధవారానికి బంగాళాఖాతంలో అల్పపీడనం- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన**



**అమరావతి– సూర్యవాస్తవం, ఆగస్టు 8:** ఈ నెల 13వ తేదీ (వచ్చే బుధవారం) నాటికి వాయవ్య, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఈ అల్పపీడనం ఏర్పడేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ), విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) స్పష్టం చేశాయి. దీని ప్రభావంతో ఏపీలో విస్తారంగా, పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించాయి. మరో వైపు ద్రోణి ప్రభావంతో రానున్న 24 గంటల్లో రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా రేపు (శనివారం) ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడతాయని హెచ్చరించారు. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదవుతాయని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే దగ్గుపాటిపై ఉద్దేశ్యపూర్వకంగా దుష్ప్రచారం

- దీని వెనుక ఎవరున్నారో నిగ్గుతేలుస్తాం.. అర్బన్ టీడీపీ నాయకులు
- ఆ మహిళను పోలీసులు విచారించాలి
- నా పేరు చెప్పి బెదిరిస్తే..ఫిర్యాదు చేయాలని ఎమ్మెల్యే చాలాసార్లు చెప్పారు
- రాజకీయ పబ్బం కోసం ఇలా చేస్తున్న వారు మూల్యం చెల్లించుకుంటారు




**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, ఆగస్టు 8:** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై కొందరు వ్యక్తులు ఉద్దేశ్య పూర్వకంగా దుష్ప్రచారం చేయిస్తున్నారని టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్బన్ టీడీపీ కార్యాలయం తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహలు టీడీపీ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యేకి ఎలాంటి సంబంధం లేని విషయాల్లో ఆయన పేరు వాడుతూ గత కొన్ని రోజులుగా రాజకీయ కుట్రలు చేస్తున్నారన్నారు. నిన్నటి రోజున ఓ మహిళ తమ స్థలం వివాదంలో ఎమ్మెల్యేతో పాటు ఆయన బంధువుల పేర్లు చెప్పడం సరైంది కాదన్నారు. ఆమెకు అధికారులు ఎవరూ న్యాయం చేయకపోతే ఎమ్మెల్యే వద్దకు వచ్చి ఉంటే దానిపై కచ్చితంగా స్పందించేవారన్నారు. కానీ ఎవరో సబ్ రిజిస్ట్రార్ చెప్పారని ఎమ్మెల్యే, ఆయన వర్గీయుల పేర్లు ఎలా చెబుతారన్నారు. తన పేరు చెప్పి బెదిరిస్తే నా దృష్టి తీసుకురావాలని.. ఇప్పటికే ఎమ్మెల్యే దగ్గుపాటి చాలా వేదికలపై చెప్పారని గుర్తు చేశారు. ఒకవేళ సబ్ రిజిస్ట్రార్ అలా చెప్పి ఉంటే ఎందుకు ఎమ్మెల్యే వద్దకు రాలేదని.. లేదా పార్టీ పెద్దలకు ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ఆమె వెనుక కొందరు వ్యక్తులు ఉండి.. ఇలాంటి మాటలు మాట్లాడించారన్నారు. పోలీసులు వెంటనే ఆమెను విచారించి..దీని వెనుక ఎవరున్నారో బయటపెట్టాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఇన్ని రోజులుగా ఇలాంటి దుష్ప్రచారం చేయిస్తూనే ఉన్నారని.. ఇక మీదట ఇలాంటి వాటిని ఉపేక్షించమన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈడిగ నాగభూషణం, రూపనగుడి రవి రాయల్, జయరాం నాయక్, కంటాదేవి, సుంకన్న, చందు, తదితరులు పాల్గొన్నారు.


# పైప్‌లైన్ పగలకోడితే కఠిన చర్యలు తప్పవు

## - ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, ఆగస్టు 8:** పత్తికొండ నియోజకవర్గం పరిధిలోని 68 చెరువులకు సంబంధించిన పైప్ లైన్ కానీ వాల్స్ కానీ గ్రామాలలోనీ ప్రజలు పైపులు పగలగొట్టిన ఒక వాల్ నుండి మరొక వాల్ మార్చిన ప్రభుత్వము కఠినమైన చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని చెరువులకు నీళు వచ్చే పైప్ లైన్ కు ఎటువంటి నష్టం వాటిల్లకుండా రైతులు చూసుకోవాలని అన్నారు. మన గ్రామ చెరువుల్లో నీళ్లు ఉంటే పశువులకు మరియు సాగు తాగునీటికి ఇబ్బందులు ఉండవని దానితోపాటు భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. కావున 68 చెరువులకు సంబంధించిన పైపులకు కానీ వాల్స్‌కు కానీ ఎటువంటి నష్టం కలగచేయకూడదని అలా కలగచేస్తే ప్రభుత్వం తీసుకుని కఠినమైన చర్యలకు బాధ్యులవుతారని తెలియజేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే నల్లారి



**పీలేరు- సూర్య వాస్తవం, ఆగస్టు 8:** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్న వాల్మీకిపురం మండలం గండబోయినపల్లి గ్రామపంచాయతీ బీదావాండ్లపల్లికి చెందిన సుభాష్ రెడ్డి గురువారం కలికిరి ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకిపురం మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ కంభం నిరంజన్ రెడ్డి శ్రీ సత్యమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి డీలర్ సత్యనారాయణరెడ్డి మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ రెడ్డి దొరబాబు రెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన వారి ఆసుపత్రిలో ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ప్రతి ఒక్కరికి ఉపయోగకరంగా ఉందని కూటమి ప్రభుత్వంలో ఆలస్యం కాకుండా వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి సహాయమందించడం సంతోషదాయకమని అన్నారు. చెక్కుల అందుకున్న ప్రతి ఒక్కరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డిని కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నారని వారి కళ్ళలో ఆనంద భాష్పాలు చూస్తున్నామని ఈ కూటమి ప్రభుత్వానికి హారతులు పడుతున్నారని అన్నారు.

# మోసపోయిన వాల్మీకి జాతికి ఇకనైనా న్యాయం చేయండి

- ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి
- ఎన్డీఏ ప్రభుత్వం వాల్మీకి బోయలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి
- అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ, రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం..




**పత్తికొండ టౌన్ – సూర్య వాస్తవం, ఆగస్టు 8:** ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయలకు న్యాయం చేయాలని ఎన్డీఏ ప్రభుత్వ కేంద్ర మంత్రులను, ముఖ్య నాయకులను ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి వివరించిన ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం (ఏపీవీబీఎస్) రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ. ఆంధ్రా రాష్ట్రంలో అత్యంత మోసపోయిన జాతి వాల్మీకి బోయ జాతి అని 2017లో అప్పటి టిడిపి ప్రభుత్వ సమయంలో గవర్నర్ ప్రసంగం మరియు మద్దతుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సత్యపాల్ కమిటీ రిపోర్ట్, కారెం శివాజీ "ఎపి ఎస్సీ, ఎస్టీ కమిషన్" నివేదికల ఆధారంగా తీర్మానాన్ని ఆమోదించి కేంద్రానికి పంపడం జరిగింది. ఆ తర్వాత వచ్చిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 2023 లో వన్ మ్యాన్ కమీషన్, ఎస్టీ కమీషన్ రిపోర్ట్స్ తో ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపింది, ఆ తరువాత కేంద్రం కొన్ని కామెంట్స్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి రెండు సార్లు వెనక్కు పంప డంతో సమస్య అలానే ఉంది అని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి నాయుడు మంత్రులకు వివరిస్తూ వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ లోని వాల్మీకి బోయలు షెడ్యూల్డ్ తెగగా గుర్తించడానికి కేంద్రం నిర్ణయించిన, కావాల్సిన సామాజిక లక్షణాలను, లోకూరు కమిటీ ప్రమాణాలను, ప్రభుత్వం నిర్ణయించే ప్రమాణాలను పూర్తిగా సంతృప్తి పరుస్తారు అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కమిషన్లు చెబుతున్నాయి అని, రాష్ట్ర ప్రభుత్వం మద్దతు తెలిపినా కానీ కేంద్రంలో రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఓఆర్జిఐ), గిరజన శాఖ కమిషన్(ఎన్సీఎస్టి) వారు ఏదో ఒక క్వెరీ పెట్టి ఈ ప్రక్రియను ఆపుతున్నారు అని, తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి వివరణ పంపాలి అని ఇప్పటికీ 10 ఏళ్ల కాల యాపన చేశారు అని, రాజ్యాంగ ఉల్లంఘన జరిగి మోసపోయిన వాల్మీకి బోయలకు తప్పకుండా న్యాయం చేయాలని ప్రస్తుతం కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నందుకు చొరవ తీసుకుని పార్లమెంట్ సాక్షిగా ఆమోదించి ఎస్టీ జాబితాలో చేర్చాలి అని కేంద్ర గిరిజన శాఖ మంత్రి జువాల్ ఓరామ్ ను, కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రి వీరేంద్ర కుమార్ ను, పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతపురం పార్లిమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ సహకారంతో టీడీపీ పార్లిమెంట్ సభ్యులు అందరిని మరియు తదితర పార్టీల నాయకులను పార్లిమెంట్‌లో కలిసి సమస్య వివరించి, వినతి పత్రం అందజేయడం జరిగింది. రాజ్యాంగ ఉల్లంఘన, ప్రాథమిక హక్కులు కోల్పోయి మోసపోయిన వాల్మీకి బోయ జాతికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవీబీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు వాల్మీకి అర్జున్, బాబు నాయుడు వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్, రాజు, రమేష్, అనంతపురం జిల్లా అధ్యక్షులు మాధవయ్య, ప్రధాన కార్యదర్శి తలారి ఆదినారాయణ, గౌరవ అధ్యక్షులు అంకె రామలింగమయ్య, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, ఆలూరు యువజన విభాగం అధ్యక్షుడు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.




# అచ్చవెల్లి ప్రచారంలో పాల్గొన్న సీడ్స్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



**డోన్ -సూర్య వాస్తవం, ఆగస్టు 8:** పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ ఇన్‌ఛార్జి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి పులివెందుల మండలం, అచ్చవెల్లి గ్రామంలో ప్రచార కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఓటర్లతో మాట్లాడుతూ,,,, కూటమి సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొకటిగా నేరవేరుస్తుందని, ఎన్డీఏ కూటమి జడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డిని పోలింగ్ తేదీ: 12.08. 2025న సైకిల్ గుర్తుపై ఓటు వేసి, వేయించి అఖండ మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి , పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి , ఎమ్మెల్యే మాధవి రెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు ప్రభాకర్ చౌదరి, భరత్ రెడ్డి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

- ఘనంగా సీతారాముల కళ్యాణం ఉత్సవాల నిర్వహణ





**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, ఆగస్టు 8:** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని రెడ్డీస్ కాలనీలో వెలసి ఉన్న శ్రీ రామాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో గత 42 నెలలుగా ప్రతినెల పునర్వసు నక్షత్రం సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవాల నిర్వహణలో భాగంగానే వ్రత దీక్ష ఉద్యాపన,శ్రీ సీతారాముల కళ్యాణం, కుంబాభిషేకం,పట్టాభిషేక మహో త్సవాలను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటిరోజు అత్యంత భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించడంతో పాటు 220 కళాశాలతో వరలక్ష్మీదేవి ప్రతిమతో రెడ్డీస్ కాలనీ పరిధిలోని వీధులలో అత్యంత వైభవంగా ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు,పురుషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కలశాలను నెత్తిన పెట్టుకొని బ్యాండ్ మేళాలు, అర్చకుల వేదమంత్రాల మధ్య ఊరేగింపు చేపట్టగా పలువురు భక్తులు వరలక్ష్మి దేవిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఇంతవరకు జిల్లా చరిత్రలోనే ఏ రామాలయంలో చేయని విధంగా గడచిన 42 నెలలుగా మూడున్నర సంవత్సరాల పాటు ప్రతినెల హోమాలతో పాటు సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తూ వస్తున్నారు. చివరి దశగా ఈనెల 8 వ తేదీన శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడంలో భాగంగా 220 మంది కలశాలతో బ్యాండ్ మేళాలు,భాజా భజంత్రీల మధ్య ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అలాగే 9 వ తేదీన ఉదయం ప్రత్యేక పూజ లతో పాటు అభిషేకాలు,మూల విగ్రహాలకు అభిషేకాలు, సుందరకాండ, వేద పారాయణం, భరతనాట్యం ఉంటా యన్నారు. అలాగే ఉదయం 10:30 తెలియజేశారు. అలాగే 10 వ తేదీన కుంభాభిషేకంతో పాటు శ్రీ సీతారాముల పట్టాభిషేకం మహదానంద భరితంగా జరుగుతుందన్నారు. అంతేగాక చివరి రోజు ఆదివారం సాయంత్రం 42 నెలలుగా సీతారాముల కళ్యాణోత్స వానికి సహకరించిన దాతలతో పాటు కలశాలు బుక్ చేసుకున్న దాతలు అత్యంత గౌరవప్రదంగా సన్మానించడంతో పాటు వారికి మెమెంటో లు,స్వామివారి లడ్డుతో పాటు లక్ష్మీదేవి,ఆంజనేయస్వామి ప్రతిమలు ఇవ్వనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.అలాగే ఆలయ కమిటీ సభ్యులతో పాటు దాతల సహకారంతో అత్యంత వైభవంగా జరగనున్న శ్రీ సీతారాముల ఉత్సవాలకు పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తజనం హాజరై స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించి పునీతులు కావాలని ఆలయ కమిటీ నిర్వాహకులు కావలి వెంకటసుబ్బారెడ్డి,ఆలయ అర్చకులు ప్రభాకరశర్మలు కోరారు.

# క్యాన్సర్‌తో హోంగార్డు మృతి...

- నివాళులు అర్పించిన ఆర్ఎస్ఐ, పోలీసు అధికారులు
- సంతాపం తెలియజేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, ఆగస్టు 8:** అనంతపురం జిల్లా పోలీస్ ఏం . టీ సెక్షన్ విభాగంలో తాడిపత్రి రూరల్ పిఎస్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్న హెూంగార్డు నాగరాజు గురువారం రాత్రి క్యాన్సర్ తో హాస్పి టల్లో చికిత్స పొందుతూ చనిపోయాడు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ పి.జగదీష్ సంతాపం వ్యక్తం చేయడంతో పాటు అంత్యక్రియల ఖర్చుల కోసం రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించారు. తాడిపత్రి లో ఉంచిన మృతదేహాన్ని ఆర్ఎస్ఐ జాఫర్ ఏఆర్ఎస్ఐ నాగేశ్వరరావు, పిఎల్ సి నారాయణ స్వామితో పాటి తోటి హోంగార్డ్స్ సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని సూచించారు.




# "కపుల్ ఫ్రెండ్లీ" టీజర్ విడుదల

సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న సినిమా "కపుల్ ఫ్రెండ్లీ". ఈ చిత్రంలో మానస వారణాసి హీరోయిన్ గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ గా నిర్మిస్తోంది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యూజికల్ రొమాంటిక్ లవ్ స్టోరీ మూవీ గా "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా తెరకెక్కుతోంది. త్వరలో ఈ సినిమా తెలుగుతో పాటు తమిళంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.ఈ రోజు "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా టీజర్ రిలీజ్ చేశారు. ఈ టీజర్ ఎలా ఉందో చూస్తే 'నెల్లూరుకు చెందిన యువకుడు శివ(సంతోష్ శోభన్) ఇంటీరియర్ డిజైనింగ్ చేసి సరైన ఉద్యోగం లేక చెన్నై నగరంలో ఇబ్బందులు పడుతుంటాడు. ఖర్చుల కోసం బైక్ పూలింగ్ చేస్తుంటాడు. ప్రీతి (మానస వారణాసి) శివ బైక్ పై జర్నీ చేస్తుంది. అపరిచితులుగా కలిసిన శివ, ప్రీతి ప్రేమికులుగా మారడం, సన్నిహితంగా ఉన్న వారి ప్రేమ సన్నివేశాలను చూపిస్తూ టీజర్ ఆసక్తికరంగా సాగింది. ఈ టీజర్ కోసం మ్యూజిక్ డైరెక్టర్ ఆదిత్య రవీంద్రన్ కంపోజ్ చేసిన ' స్పార్క్స్ ఇన్ యువర్ ఐస్, దే షైన్..' అంటూ సాగే బిట్ సాంగ్ ఆకట్టుకుంటోంది.

' ఒకప్పటి సాధారణ క్షణాలన్నీ జ్ఞాపకాలుగా మారడమే జీవితం..' అంటూ టీజర్ చివరలో వేసిన క్యాప్షన్ "కపుల్ ఫ్రెండ్లీ" బ్యాక్ డ్రాప్ ను రిఫ్లెక్ట్ చేస్తోంది.

**నటీనటులు :**సంతోష్ శోభన్, మానస వారణాసి, తదితరులు

**టెక్నికల్ టీమ్:**ఆర్ట్ :మైఖేల్ బీఎఫ్ఏ,ఎడిటర్ : గణేష్ శివ, డీవోపీ: దినేష్ పురుషోత్తమన్, మ్యూజిక్ : ఆదిత్య రవీంద్రన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్:ఎస్ఎస్ వర్మ, సమర్పణ:యూవీ క్రియేషన్స్, నిర్మాణం: యూవీ కాన్సెప్ట్స్, అజయ్ కుమార్ రాజు. పి.,పీఆర్ఓ : జీఎస్ కే మీడియా (సురేష్- శ్రీనివాస్),రచన, దర్శకత్వం:అశ్విన్ చంద్రశేఖర్.

# వేతన బకాయిలు రూ.20 కోట్లు పైనే!




పెరిగిన నిర్మాణ వ్యయం.. కథానాయకుల పారితోషికం.. వారికి మౌలిక వసతులు వెరసి తడిచిమోపెడు అవుతోంది. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అన్ని సినిమాల బడ్జెట్లు పెరిగాయి. మార్కెట్ లేదనే పేరుతో క్షేత్రస్థాయిలో పనిచేసే కార్మికులకు ఇచ్చే వేతనాల్లో కోత విధించాలనే యోచనలో నిర్మాతలు ఉన్నారు. ఎప్పటి మాదిరిగానే ఒప్పందానికి అనుగుణంగా 30 శాతం వేతనాలు పెంచాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పెంచేది లేదనీ, ఇప్పుడున్న వేతనాల్లోనే 25 శాతం తగ్గించుకుంటేనే సినిమాల షూటింగులు చేస్తామనీ, లేదంటే ఆపేస్తామంటూ నిర్మాతల మండలి వితండవాదం చేస్తోంది. సామరస్యంగా పరిష్కరించుకోవాల్సిన అంశంపై ఓ నిర్మాత ఏకపక్ష ధోరణి సమస్యను మరింత జఠిలం చేస్తోంది.తెలుగు సినిమా పరిశ్రమ కొన్ని వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తోంది. ఒక సినిమా విజయవంతం కావడానికి నటీనటులు, దర్శకులు, నిర్మాతలు ఎంత ముఖ్యమో, తెర వెనుక పనిచేసే వేలాది మంది కార్మికులు కూడా అంతే ముఖ్యం. లైట్ బారు నుంచి ఆర్ట్ డైరెక్టర్ వరకూ, మేకప్ మ్యాన్ నుంచి స్టంట్ మాస్టర్ వరకు ప్రతి ఒక్కరి శ్రమతోనే ఒక సినిమా రూపుదిద్దుకుంటుంది. బాలీవుడ్ తర్వాత రెండో అతిపెద్ద సినీ పరిశ్రమగా వెలుగొందుతున్న టాలీవుడ్ ప్రస్తుతం సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఐదేళ్లుగా కార్మికులు తమకు కనీస వేతనాలను అమలు చేయాలని కోరుతున్నారు. 2022 నుంచి ఏటేటా 10 శాతం చొప్పున వేతనాలను 30 శాతం పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. మొత్తం 24 క్రాఫ్టులకు చెందిన కార్మికులు సినీరంగంలో పనిచేస్తున్నారు. ఒప్పందం ప్రకారం మూడేళ్ల తర్వాత జూన్ 30 నాటికే ఈ వేతనాలు పెంపును వర్తింపజేయాల్సి ఉంది. కానీ గత నాలుగుల నెలలుగా తమ డిమాండ్ల గురించి తెలియజేస్తున్నా పట్టించుకోవడం లేదని కార్మికులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు.

**నిర్మాతల వితండవాదం:** ఇప్పుడిస్తున్న వేతనాలకు అదనంగా మరో 30 శాతం పెంచాలంటే సినిమా బడ్జెట్ భారీగా పెరిగిపోయే అవకాశం ఉందని నిర్మాతల వాదన. తమిళ, కన్నడ, మలయాళం చిత్ర పరిశ్రమలతో పోల్చితే మన తెలుగు సినీ పరిశ్రమలో కార్మికులకు ఎక్కువగా చెల్లిస్తున్నామని చెబుతున్నారు. ఇప్పటికే సినిమా పైరసీతో పాటు ఓటీటీ వచ్చిన తర్వాత ఆదాయం తగ్గిపోయిందని చెప్పుకొస్తున్నారు. 30 శాతం మేర జీతాలు పెంచాలంటే చిన్న చిత్రాలు బతకలేవని తెలిపారు. యూనియన్‌తో సంబంధం లేకుండా ప్రతిభ ఉన్నవారికి అవకాశం ఇస్తామంటూ వితండవాదం చేస్తున్నారు. నిర్మాతలకు ఒక సంఘం ఉండొచ్చు కానీ, కార్మికులకు ఉంటే తప్పేమిటన్న ప్రశ్న ఇక్కడ ఎదురవుతుంది.

**న్యాయబద్ధంగానే కార్మికుల డిమాండ్లు:**
తెలుగు సినిమా పరిశ్రమలో జూనియర్ ఆర్టిస్టులు, క్లీనర్లు, ప్రొడక్షన్ బార్సు, డ్రైవర్లు, లైట్ మ్యాన్, సెట్ బోర్సు, ఆర్ట్ అసిస్టెంట్లు, ఫైటర్లు, డ్యాన్సర్లు.. మొత్తం 24 విభాగాల్లో పనిచేసే కార్మికులు ఉన్నారు. సినిమా తెరపై ప్రధానంగా కనిపించే క్యారెక్టర్ల సంఖ్య పదికి మించి ఉండదు. నేపథ్యంలో సహజత్వం కోసం వందలమంది జూనియర్ ఆర్టిస్టులు కనిపిస్తారు. షూటింగ్ సమయంలో టీ, కాఫీలు అందించడం నుంచి మేకప్ మ్యాన్‌ల వరకు తెరపై కనిపించని వందలమంది కార్మికులుంటారు. వీరంతా రోజువారీ వేతనంపై ఆధారపడి పనిచేసే కూలీలు. జూనియర్ ఆర్టిస్టులు ప్రతిరోజూ షూటింగులు జరిగే ప్రదేశాలకు తరలించబడుతుంటారు. చాలీచాలని వేతనాలతో, గంటల సమయం ప్రయాణాలతో ఇబ్బందు లెదుర్కుంటున్నారు. తెలుగు సినీ పరిశ్రమలో దాదాపు 28 వేల మంది కార్మికులు ఉన్నారు. వీరిలో 4000 జూనియర్ ఆర్టిస్టులే. వీరంతా తెలుగు ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్‌లో సభ్యులుగా ఉన్నారు. 30 శాతం పెంచాలని ఈనెల నాలుగో తేదీ నుంచి ఆందోళనకు పిలుపునిచ్చారు. వీరిలో జూనియర్ ఆర్టిస్టులకు రోజుకు రూ. 2000 నుంచి రూ.3000, మిగిలిన కార్మికులకు రూ. 800 నుంచి రూ.1800 వరకూ ఇస్తున్నారు. మిగతా వివరాలు ఇలా ఉన్నాయి :

ఎలక్ట్రీషియన్, లైట్‌మ్యాన్ ఇన్‌ఛార్జి రూ. 1400
లైట్‌మ్యాన్ రూ. 1161
ప్రొడక్షన్ బారు ఇన్‌ఛార్జి రూ. 1400
ప్రొడక్షన్ బారు రూ. 1127
హెడ్ కార్పెంటర్, పెయింటర్ రూ. 1400
హెడ్ వెల్డర్, పీస్ మోల్డర్ రూ.1400
వారి కింద పనిచేసే వారికి ఇంకా తక్కువ వేతనాలే వస్తాయి.



# అట్టహాసంగా ఎపిఎల్ ప్రారంభం

## -కాకినాడ కింగ్స్, అమరావతి రాయల్స్ మధ్య తొలి మ్యాచ్
## గ్రామీణ క్రీడాకారులను వెలుగులోకి తెచ్చేందుకే టోర్నీ : రామ్మోహన్‌నాయుడు




**విశాఖపట్నం- సూర్య వాస్తవం:** ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్ - 4 శుక్రవారం సాయంత్రం విశాఖలోని ఎసిఎ - విడిసిఎ మైదానంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ప్రారంభోత్సవ వేడుకల్లో టాలీవుడ్ నటి ప్రగ్యా జైస్వాల్ నృత్య ప్రదర్శన, టోర్నమెంట్ అధికారిక గీతాన్ని రూపొందించిన మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ పాకాల సంగీత ప్రదర్శన ప్రేక్షకులకు అలరించాయి. ఈ వేడుకలో లేజర్, డ్రోన్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, సినీ నటుడు వెంకటేష్‌తో పాటు ఇతర ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ విశాఖపట్నం వేదికగా ఎపిఎల్ సీజన్- 4 ప్రారంభం కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. గతంలోకంటే ఈసారి అనేక మార్పులను తీసుకొచ్చినట్టు తెలిపారు. క్రికెట్‌ను అందరికీ చేరువ చేసే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. ఎపిఎల్ ద్వారా గ్రామీణ స్థాయిలో ఉన్న క్రీడాకారులు విశేషంగా రాణిస్తున్నారని, వైభవ్ సూర్యవంశీ లాంటి యువ క్రీడాకారులు ఉత్తరాంధ్ర నుండి కూడా రావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భారత దేశంలో క్రీడాకారుల ప్రతిభకు కొదువలేదని, వారికి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎసిఎ అధ్యక్షులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. ఈ సీజన్‌లో మొత్తం ఏడు జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచి వచ్చిన ఆటగాళ్లను ప్రోత్సహిస్తున్నామని, వారు నితీష్ కుమార్ రెడ్డిలా విజయం సాధించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ, విజయనగరం ఎంపిలు శ్రీ భరత్, కలిశెట్టి అప్పలనాయుడు, రాజ్యసభ సభ్యులు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సానా సతీష్, ఎపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ సుజరు కృష్ణ రంగారావు, గాజువాక శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**బ్యాటింగ్‌లో అదరగొట్టిన కాకినాడ కింగ్స్**

కాకినాడ కింగ్స్ - అమరావతి రాయల్స్ మధ్య జరిగిన తొలి మ్యాచ్‌లో టాస్ ఓడిపోయి మొదటి బ్యాటింగ్ చేసిన కాకినాడ కింగ్స్ జట్టు అద్భుతంగా రాణించి నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 229 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. ఈ జట్టులో సాయి రాహుల్ 49 బంతులలో 9 సిక్సులు, 5 ఫోర్లతో 96 పరుగులు సాధించి తృటిలో సెంచరీని చేజార్చుకున్నాడు. జట్టు కెప్టెన్ కెఎస్.భరత్ 46 బంతులలో 7 సిక్సులు, 6 ఫోర్లతో 93 పరుగులు సాధించి జట్టు భారీ స్కోర్ సాధించడంలో కీలక పాత్ర వహించాడు. అమరావతి రాయల్స్ జట్టు నుంచి సంతోష్ కుమార్ 2, జి.మల్లికార్జున, బి.అయ్యప్ప, బి.యశ్వంత్ ఒక్కొక్క వికెట్టు తీశారు. మొదటి బ్యాటింగ్ అనంతరం వర్షం కురవడంతో మ్యాచ్‌కు అంతరాయం ఏర్పడింది.



## ఆసీస్ యువజట్టులో
# అయాన్, దేశ్‌ముఖ్‌లకు చోటు

## -భారత అండర్-19 జట్టుతో వన్డే సిరీస్


**మెల్‌బోర్న్:** భారత అండర్-19 జట్టుతో తలపడే ఆస్ట్రేలియా అండర్-19 జట్టును ఆ దేశ క్రికెట్‌బోర్డు శుక్రవారం ప్రకటించింది. భారత సంతతికి చెందిన అయాన్ శర్మ, యశ్ దేశ్‌ముఖ్‌లు చోటు దక్కించుకున్నారు. క్రికెట్ ఆస్ట్రేలియా(సిఎ) ప్రకటించిన 15మంది ఆటగాళ్ల జాబితాలో బ్యాటర్ల కోటాలో విక్టోరియాకు చెందిన అయాన్, ఆల్‌రౌండర్ల కోటాలో న్యూ సౌత్‌వేల్స్‌కు చెందిన యశ్ దేశ్‌ముఖ్‌లకు చోటు దక్కింది. న్యూ సౌత్‌వేల్స్‌కు చెందిన ఐదుగురు ఆటగాళ్లు ఆసీస్ యువ జట్టులో చోటు దక్కించుకోవడం విశేషం. ఇరుజట్ల మధ్య సెప్టెంబర్ 21నుంచి మూడు వన్డేల మ్యాచ్‌ల సిరీస్, 30నుంచి నాలుగురోజుల టెస్ట్ మ్యాచ్ ప్రారంభం కానున్నాయి. స్టాంబ్‌బై ఆటగాళ్లుగా ముగ్గురిని ఎంపిక చేసిన క్రికెట్ ఆస్ట్రేలియా.. హెడ్ కోచ్‌గా టిమ్ నెల్సన్‌ను నియమించింది. బ్రిస్బేన్‌లో ఈ సిరీస్ జరగనుంది. బిసిసిఐ జట్టును ఇంకా ప్రకటించాల్సి ఉంది.

ఆస్ట్రేలియా అండర్-19 జట్టు..
సిమన్ బడ్జె, అలెక్స్ టర్నర్, స్టీవ్ హొగాన్, విల్ మలజ్‌క్జుక్, యశ్ దేశ్‌ముఖ్, టామ్ హొగాన్, ఆర్యన్ శర్మ, జాన్ జేమ్స్, హైడెన్ షిల్లర్, ఛార్లెస్ లచ్‌మండ్, బెన్ గోర్డెన్, విల్ బైరాన్, కాసే బర్టన్, అలెక్స్ లీ యంగ్, జైడెన్ డ్రాపర్. రిజర్వ్: జెడ్ హొలిక్, టామ్ పడిగ్టన్, జూలియన్ ఓస్‌బోర్నే. హెడ్ కోచ్: టిమ్ నెల్సన్.

**షెడ్యూల్..**
సెప్టెంబర్ 21 : తొలి వన్డే
24 : రెండో వన్డే
26 : మూడో వన్డే
సెప్టెంబర్ 30-అక్టోబర్ 3 : తొలి నాలుగు రోజుల టెస్ట్
అక్టోబర్ 7-10 : రెండో నాలుగు రోజుల టెస్ట్

# మందుబాబులకు పట్టపగలే చుక్కలు..

- పగలు రాత్రి తేడ లేకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ ముమ్మరం
- 76 ఓపెన్ డ్రింకింగ్ కేసులు... 44 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు
- రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించండి
- జిల్లా ఎస్పీ పి.జగదీష్




**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, ఆగస్టు 8:** తాగి వాహనం నడపడం చాలా ప్రమాదకరం. మద్యం సేవించిన వ్యక్తి ప్రమా దానికి గురవడమే కాకుండా అమాయక ప్రజల ప్రాణాలు బలి తీసుకుంటున్నారు. ఈ ప్రమాదాల నివారణకు అనంత పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నారు. తాగి వాహనం నడిపే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో పోలీసులు 76 ఓపెన్ డ్రింకింగ్ కేసులు... 44 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు... బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేస్తూ ఆయా పోలీసులు స్పెషల్ డ్రైవ్ కొనసాగిస్తున్నారన్నారు.



**గడచిన 24 గంటల్లో రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై 626 ఎం.వి కేసుల నమోదు**

గడచిన 24 గంటల్లో రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై జిల్లాలో 626 ఎం.వి కేసుల నమోదు చేశారు. రూ.2,27,046 ఫైన్స్ వేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న 42 పోలీసు స్టేషన్ల పరిధిల్లో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా వాహనాల తనిఖీ చేపట్టారు. **రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించండి:** రోడ్డు భద్రతా నిబంధలలో భాగంగా... వాహన చోదకుల వద్ద డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. ద్విచక్ర వాహన చోద కులు విధిగా హెల్మెట్ ... ఫోర్ వీలర్ డ్రైవర్లు సీటు బెల్టు ధరించాలి. ఓవర్లోడ్ తో వెళ్లరాదు. మద్యం సేవించి వాహనం నడుప రాదు. ఒన్ వేలలో వెళ్లరాదనీ. నో పార్కింగ్ ప్రదేశములలో పార్కింగ్ చేయరాదు. వాహనాలలో అధిక శబ్దంతో కూడిన టేపు రికార్డ్ , తదితరాలు ఉపయోగించరాదు. అధిక వేగంతో వెళ్లరాదు. నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయరాదు. ద్విచక్ర వాహనాలపై ఇద్దరుకు మించి ప్రయాణించరాదు. ముఖ్యంగా...ఆటోలలో పరిమితికి మించి ప్రయాణీకులను తీసుకెళ్లరాదు. వాహనం నడుపుతూ సెల్ ఫోన్ మాట్లాడరాదు. మలుపులు తిరిగేటప్పుడు తప్పనిసరిగా సిగ్నల్ ఇవ్వాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే డయల్ - 100/112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



## ఆపదలో అండగా సీఎం రిలీఫ్ ఫండ్ : ఎమ్మెల్యే సునీత

**రాప్తాడు - సూర్య వాస్తవం, ఆగస్టు 8:** అనారోగ్య కారణాలతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న వాళ్లకు ఉన్నపలంగా ప్రమాదాలు జరిగినప్పుడు డబ్బులు లేక అప్పులు చేసి ప్రైవేటు వైద్యం చేయించుకున్న వాళ్లకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురంలోని టిడిపి క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఆత్మకూరు అనంత రూరల్ రాప్తాడు మండలాలకు చెందిన 19 మంది లబ్దిదారులకు రూ.12,10000 చెక్కులు పంపిణీ చేశారు.అలాగే రామగిరి కనగానపల్లి చెన్నేకొత్తపల్లి మండలాలకు చెందిన 15 మంది లబ్దిదారులకు రూ.790000 చెక్కులు పంపిణీ చేశారు. అనంతపురము రూరల్ మండలానికి చెందిన 9 మంది లబ్దిదారులకు రూ.576000 చెక్కులు పంపిణీ చేశారు.వివరాల్లోకెళితే..సిండికేట్ నగర్‌కి చెందిన వి.నాగేంద్రకి రూ.40000 జంగాలపల్లి గ్రామానికి చెందిన బండి యల్లప్పకి రూ.117192 పాములాయి గ్రామానికి చెందిన మాలకథల శ్రీదేవికి రూ.59084 ఆలమూరు గ్రామానికి చెందిన గాలి రవికి రూ.94142 ఎన్.ఎన్.కుంట గ్రామానికి చెందిన కొరకూటి వెంకటనాయుడుకి రూ.31864 కట్టకిందపల్లి గ్రామానికి చెందిన జె.సురేష్ కుమార్ కి రూ.102758 కక్కలపల్లి కాలనీ కి చెందిన కర్ణ నాగార్జున రెడ్డికి రూ.70000 ఎన్.ఎన్.కుంట గ్రామానికి చెందిన కె.సోహిత్ కుమార్ కి రూ.20524 కొడిమి గ్రామానికి చెందిన బి.ఆదినారాయణ కి రూ.40350 పంపిణీ చేశారు.రాప్తాడు నియోజకవర్గంలోని 34 మంది లబ్ధిదారులకు రూ.20 లక్షలు పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో మండలాల టిడిపి కన్వీనర్లు ముఖ్య నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



**మదనపల్లె - సూర్య వాస్తవం, ఆగస్టు 8:** ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఐదు రోజుల పాటు మృత్యువుతో పోరాడి శుక్రవారం మృతి చెందాడు. తాలూకా పోలీసుల కథనం మేరకు.. మదనపల్లె మండలం, బెంగుళూరు రోడ్డు, వేపమాను వద్ద ద్విచక్ర వాహనంలో వెళ్తున్న వేంపల్లికి చెందిన శంకర(40) ను ఈ నెల 3 వ తేదీన ఐషర్ లారీ ఢీకొంది. బాధితున్ని మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించి, చికిత్స అనంతరం రుయాకు తరలించారు అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో గురువారం అర్ధరాత్రి మృతి చెందినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

- టోల్ ఫ్రీ నెంబర్ 0877 - 2256766, 9000822909
- కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి-సూర్య వాస్తవం, ఆగస్టు 8:** నగరంలో కురుస్తున్న వర్షాల పట్ల నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని కమిషనర్ ఎన్.మౌర్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా ఇబ్బంది ఎదురైతే టోల్ ఫ్రీ నెంబర్ 0877 - 2256766, 9000822909 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నగరపాలక సంస్థ కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశామని అన్నారు. 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారని, వర్షాల వల్ల ఏవైనా ఇబ్బందులు వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 0877 - 2256766, 9000822909 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. నగరంలోని ఆయా వార్డుల్లోని అధికారులు, సిబ్బంది స్పందించి సాయం అందిస్తారని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు. కాగా శుక్రవారం సాయంత్రం రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, మేనేజర్ హాసీమ్ లు టోల్ ఫ్రీ సెంటర్ ను పరిశీలించారు.

## పద్మావతి అమ్మవారి కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి

- తుడా చైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..



**తిరుపతి-సూర్య వాస్తవం, ఆగస్టు 8:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రత మహోత్సవం శాస్త్రోక్తకంగా జరిగింది. ముందుగా అమ్మవారి ఉత్సవ మూర్తిని ఊరేగింపుగా ఆస్థానమండపానికి తీసుకువచ్చి పళ్ళు, పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన పందిరిలో అమ్మవారిని కొలువు తీర్చారు. వజ్రాభరణాలు, పట్టు వస్త్రాలు, సుగంధ పరిమళ పుష్పాలతో శోభయమానంగా అలంకరించారు. అనంతరం వేద పండితులు వరలక్ష్మి వ్రత మహోత్సవాన్ని ప్రారంభించారు. టిటిడి ఉన్నతాధికారులు ఇతర బోర్డు సభ్యులతో కలిసి తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి కుటుంబ సమేతంగా వ్రత పూజలో పాల్గొన్నారు. పూజ అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పద్మావతి అమ్మవారి కృపా కటాక్షాలతో సకాలంలో వర్షాలు కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు వెల్లడించారు.

## మున్సిపల్ వర్కర్స్‌కు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

- తక్షణమే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఆప్కాస్ ఉద్యోగులకు "తల్లికి వందనం" పథకాన్ని అమలు చేయాలి
- కనీస వేతనం 26వేలు అమలు చేయాలి
- కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ధర్నా




**అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం, ఆగస్టు 8:** తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం చిరు ద్యోగులకు , మున్సిపల్ వర్కర్స్‌కు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్న మాట నిలబెట్టుకోవాలి. తక్షణమే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు, ఆప్కాస్ వర్కర్స్ కు""తల్లికి వందనం" పథకాన్ని అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ ముబారక్, కో కన్వీనర్ నేలపాటి శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర సమితి పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ నేతలు అధికారంలోకి రాక ముందు ఎన్నికల హామీలలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వర్కర్స్, ఆప్కాస్ వర్కర్స్ కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని అమలు చేస్తామని చెప్పిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.మునిసిపల్ రంగంలో ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు, పార్క్ కూలీలకు, ఆఫీస్ సిబ్బందికి టౌన్ ప్లానింగ్ సిబ్బందికి కేటగిరీల వారీగా 21000,24500 రూ. వేతనాలు జీవో ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం పెంచి ఇవ్వాలని, మునిసిపల్ పర్మినెంట్ కార్మికులకు సంబంధించి పెండింగ్లో ఉన్న ఆరు డి ఏలు, మరియు రిటైర్డ్ అయిన కార్మికుల గ్రాడ్యుటీ ,రాష్ట్ర ప్రభుత్వం సత్వరం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మదనపల్లి మున్సిపాలిటీలో పెండింగ్లో ఉన్న డైలీ వేజెస్ పారిశుద్ధ్య కార్మికులకు ఆరు నెలల వేతనాలు చెల్లించాలని కోరారు. రాయచోటి, మదనపల్లి, రాజంపేట మున్సిపాలిటీలలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల రిటైర్మెంట్ స్థానంలో మరియు మరణించిన వారి స్థానాల్లో వారి కుటుంబ సభ్యులకు తిరిగి పనులు కల్పించాలని స్కూల్ స్వీపర్లకు వాచ్మెన్ లకు కనీస వేతనాలు 21000 రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు దేవా, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చలపతి నాయుడు, శేషాద్రి బాబు, కేశవరావు, వెంకటేష్,రాదా, చంద్ర, నర్సింహులు, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను బెదిరించిన ఇద్దరు అరెస్ట్ : డీఎస్పీ




**మదనపల్లె - సూర్య వాస్తవం, ఆగస్టు 8:** ఆవులను తమిళ నాడుకు తరలిస్తున్న రైతులను అడ్డుకుని డబ్బు లివ్వక పోతే చంపు తామని బెదిరించిన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. డిఎస్పీ మహేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తాలూకా పోలీస్ స్టేషన్ లో నిందితుల అరెస్ట్ ను వెల్లడించారు. డీఎస్పీ మాట్లాడుతూ.. తమిళనాడు రాష్ట్రం, తిరువన్నామలై జిల్లా, అరణి తాలూకా, మయూరు గ్రామానికి చెందిన రైతులు బాలాజి, కమలకన్నన్ లు గురువారం అనంతపురం జిల్లా, గోరంట్లలో జరుగుతున్న పశువుల సంతకు వెళ్లి వ్యవసాయ పనుల నిమిత్తం రెండు ఎద్దులు, ఒక ఆవు, మూడు దూడలను కొనుగోలు చేసి లగేజి వాహనంలో మయూరు గ్రామానికి తీసుకెళ్తున్నారు. మార్గమధ్యం లోని మదనపల్లె బైపాస్ రోడ్డు ఆర్టీఓ కార్యాలయం వద్ద మదనపల్లె కు చెందిన చేకూరి నాగార్జున, సురేష్ కుమార్ లు వాహనాన్ని అడ్డగించి రూ.10 వేలు డిమాండ్ చేశారు. డబ్బు ఇవ్వని పక్షంలో చంపుతామని బెదిరించారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వారిని కదలనివ్వకుండా బ్లాక్ మెయిల్ చేశాడు. ఆఖరకు బాధిత రైతులు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు డీఎస్పీ వెల్లడించారు.



## నేతన్నల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- టీడీపీ బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యం

**చెన్నూరు-సూర్య వాస్తవం, ఆగస్టు 8:** జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతన్న భరోసా పథకం కింద చేనేతలకు 25వేల రూపాయలు ప్రకటించడం రాష్ట్ర ప్రభుత్వానికి చేనేతలపై ఉన్న ప్రేమేనని, టిడిపి హయాంలోనే చేనేతలకు ఆదరణ లభించడం జరుగుతుందని టిడిపి బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యం తెలిపారు. శుక్రవారం ఆయన చెన్నూరు లో విలేకరులతో మాట్లాడుతూ, జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కూటమి ప్రభుత్వం నేతన్న భరోసా పథకం కింద నేతన్నల సంక్షేమానికి ప్రకటించినటువంటి 25 వేల రూపాయలు ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. నేతన్న భరోసా సంక్షేమ పథకం చేనేతలకు భారీ ఊరట ఇస్తుందని ఆయన తెలియజేశారు. గత ప్రభుత్వం చేనేత రంగాన్ని భూస్థాపితం చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పునర్జీవం పోసి చేనేత మొగ్గానికి ఉచితంగా 200 యూనిట్లు, మరమగ్గానికి 500 యూనిట్లు ఉచిత విద్యుత్తును అందించినటువంటి ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు, ఇచ్చిన హామీ ప్రకారం హ్యాండ్లూమ్ వస్త్రాలపై జిఎస్టి రాష్ట్ర ప్రభుత్వమే భరించేందుకు సిద్ధమవడం నేతన్నకు శుభసూచికమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన చేనేత జోలి శాఖ మంత్రి సవితమ్మకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు బడిగింజల మురళి, వెంకటేశు, మాధవ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )